TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

సంపుటి: 12 సంచిక:289 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ సోమవారం


## మహానగరాన్ని మారుద్దామా?



3 లో



# తాటతీస్తాం

**హైదరాబాద్, తెలంగాణవాణి బ్యూరో:**

ఎవరైనా కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించేది లేదు, తాటాతీస్తామని ముఖ్యమంత్రి రే వంత్‌రెడ్డి హెచ్చరించారు. అరెకపూడిగాంధీ, కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై పరోక్షంగా స్పందించిన రే వంత్ రెడ్డి మా ఇంటికి వస్తామని బెదిరిస్తే, మా వారే వెళ్లి పనిపట్టారన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ సౌమ్యుడు అని ఎవరైనా తోకజాడిస్తే, ఆయన వె నుక నేనున్నానన్న విషయం మరచిపోవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరి జోలికి రారని, మా జోలికి వస్తే వీపు చింతపండు చేస్తామని సిఎం హెచ్చరించారు. గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కె.కేశవరావు, పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు తదితరు లు పాల్గొన్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్‌కు అధ్యక్ష బా ధ్యతలు అప్పజెప్పి పార్టీ పతాకాన్ని అందజేశారు. అనంతరం జరిగిన సభలో సిఎం మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు, విజయాలు సెమీఫైనల్స్ మాత్రమేనని స్పష్టం చేశారు. 2029లో రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసినప్పుడే మనం ఫైనల్స్‌లో విజయం సాధించినట్లు అని, అప్పటివరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. 1994 నుంచి రాష్ట్రంలో ప్రతిపార్టీ రెండుసార్లు చొప్పున గెలిచిందని, కాంగ్రెస్ కూడా కచ్చితంగా వరసగా రెండుసార్లు అధికారంలోకి వస్తుందని, రాష్ట్రంలో పదేళ్లు అధికారం కాంగ్రెస్‌దేనని విశ్వాసం వ్యక్తం చేశారు. సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఏ ర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. న పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లానని, ఇంద్రవెల్లి నుంచి సమరశం ఖం పూరించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చామన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసామని, రూ.18వేల కోట్లు 23 లక్షల రై తుల ఖాతాల్లో వేసి వ్యవసాయం పండగ అని నిరూపించామని రేవంత్ అన్నారు. ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటి రెండు గ్యారెంటీలను అమలు చేసామన్నారు. ఇప్పటి వరకు 85కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేశారని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 10లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపుతున్నామని చెప్పారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నామని, ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతుల కళ్లలో ఆనందం చూశామని సిఎం చెప్పారు. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాల్ విసిరారు, రాజీనామా చేస్తానని చెప్పిన ఆ సన్నాసి ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాడు..? అని రేవంత్ రెడ్డి నిలదీశారు.

### సోనియా తెలంగాణ ఇస్తే .. కుటుంబ అవసరాలకు వాడుకున్న కెసిఆర్ : మహేష్ కుమార్ గౌడ్

గాంధీ భవన్ అనేది తనకు దేవాలయంతో సమానమని టిపిసిసి నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోనియా ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ తన సొంత అవసరాలకు, కుటుంబ అవసరాలకు వాడుకున్నారని మండిపడ్డారు. టిపిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 'కాంగ్రెస్ పార్టీలో అందరికీ తగిన గుర్తింపు ఉంటుందని, దానికి తన నియామకమే సాక్ష్యమని అన్నారు. గతంలో కెసిఆర్ ఇబ్బంది పెట్టిన తీరును చూసే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా కలిసి మాకు ఇంత పెద్ద అధికారాన్ని కట్టబెట్టారని అన్నారు. పార్టీలో ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కువ ఉంటుందని, పార్టీలో తాము వ్యక్తిగత విమర్శలు చేసుకున్నా.. తామంతా ఒకటేనని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు నాకు తగిన ప్రోత్సాహం ఇవ్వడం వల్లే ఇంత పెద్ద బాధ్యతలను చేపట్టగలిగాను' అని ఆయన అన్నారు.రాష్ట్రంలో కమ్యూనిస్ట్ పార్టీలకు ఉన్న ఆస్తులు ఎవరికి లేవన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సిఎం ను కోరారు. గాంధీ భవన్ ఉంటేనే ప్రభుత్వం ఉంటుందని, సిఎం కూడా నెలకు ఒక సారి గాంధీ భవన్ కు రావాలని, ప్రతి వారం ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌కు రావాలని సూచించారు. ప్రభుత్వం నడపడమంటే, కెసిఆర్ మాదిరిగా ఫామ్ హౌస్ నుండి పరిపాలనను అందించడం కాదని, ప్రజలతో మమేకమై పాలనను సాగించాలని అన్నారు. ఈ విషయంలో సిఎం రేవంత్ రెడ్డి ని చూసి కెసిఆర్ నేర్చుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రా అనేది చారిత్రక నిర్ణయమన్న మహేష్‌కుమార్ గౌడ్ హైద్రాబాద్ అనేది రాక్స్ అండ్ లేక్స్ సిటీ అని, హైడ్రా ను హైద్రాబాద్ కు పరిమితం చెయ్యకూడదని, జిల్లాలకు విస్తరించాలన్నారు.

# గణేశ నిమజ్జనం ఏర్పాట్లు

### ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనానికి అందరూ సహకరించాలి

### రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**మానకొండూర్: ఆర్ సి సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి)**

గణేష్ నిమజ్జనానికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనానికి మండపాల నిర్వాహకులు, ప్రజలు సహకరించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మానకొండూరు చెరువు వద్ద జరిగే నిమజ్జన ఉత్సవాల ఏర్పాట్లను ఆదివారం మంత్రి పరిశీలించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. అందరి సహకారంతో నిమజ్జన ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొనాలని కోరారు. కరీంనగర్లో టవర్ సర్కిల్ వద్ద తొలి వినాయక ఊరేగింపు 6 గంటలకు మొదలవుతుందని, సకాలంలో ఊరేగింపు ప్రారంభించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలకు అందరినీ ఆహ్వానించాలని, అందరూ ఈ ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. రెవిన్యూ, మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నిమజ్జనం రోజున మానకొండూరు గ్రామపంచాయతీ ఆవరణలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిమజ్జనం పూర్తయ్యేంతవరకు అధికారులంతా అందుబాటులోనే ఉండాలని కోరారు. అవసరమైతే షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి,

2 లో



# ఫార్మాసిటీ ఉన్నట్టా.. లేనట్టా? :కెటిఆర్

**హైదరాబాద్, తెలంగాణవాణి**



నగరంలో తలపెట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా..? లేదా..? అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కోరారు. వెంటనే ప్రభుత్వం ఈ అంశంపై విధానపరమైన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ లేఖ రాశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయంగా నంబర్ వన్‌గా నిలిపే ఉద్దేశంతో ఫార్మా సిటీ అనే బృహత్తరమైన ప్రాజెక్ట్‌ను కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా కెటిఆర్ గుర్తు చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తుల్లో దేశంలోనే 40 శాతం వాటా కలిగి ఉందని, వెయ్యికి పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం అడ్డాగా ఉందని తెలిపారు.ఏటా 80 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులను తెలంగాణ నుంచి తయారు చేస్తున్న విషయం ముఖ్యమంత్రికి తెలిసే ఉంటుందని, ఇలాంటి కీలకమైన రంగాన్ని మరింత ప్రోత్సహిస్తే రాష్ట్రానికి ఆదాయం పెరగటంతో పాటు మన యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. హఠాత్తుగా ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తున్నట్లుగా సిఎం ప్రకటించటంతో ఫార్మా సిటీలో పెట్టుబడులు పెట్టే సంస్థలు ఆందోళన చెందాయని పేర్కొన్నారు. అదే విధంగా ఫార్మా సిటీ వస్తే ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత, బతుకులు బాగుపడుతాయని భూములు ఇచ్చిన రైతుల్లో కూడా ఇప్పుడు గందరగోళం నెలకొని ఉందని, ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం కొనసాగిస్తుందా..? లేదా..? అన్న అంశంపై చాలా ఊహాగానాలు కొనసాగుతున్నాయన్నారు. అసలు ప్రాజెక్ట్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించే ముందు భూములు ఇచ్చిన రైతులతో గానీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన సంస్థలతో గానీ ఎందుకు సంప్రదింపులు జరపలేదో చెప్పాలని అడిగారు.

### తొందరపాటు నిర్ణయాలతో రాష్ట్ర పురోగతి దెబ్బతింటుంది

సరైన రోడ్ మ్యాప్ లేకుండా సిఎం చేసిన ప్రకటనతో ఫార్మా సిటీ భవితవ్యం ఏంటన్న ప్రశ్న తలెత్తుతోందని కెటిఆర్ అన్నారు. ప్రాజెక్ట్ కోసం రైతులు ఇచ్చిన భూములను ఇతర అవసరాలకు వాడతామని ప్రభుత్వం చెబుతుండటం కూడా రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. ఒకవేళ ప్రభుత్వం ప్రాజెక్ట్ ను రద్దు చేయాలని భావిస్తే మాత్రం ఈ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చిన రైతులకు వెంటనే ఆ భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ కోసం ఇచ్చిన భూములను ఇతర అవసరాలకు వాడుతామంటే రైతులతో పాటు బిఆర్ఎస్ కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. పైగా ఫార్మాసిటీ కోసం ఇచ్చిన భూములను వేరే అవసరాలకు వాడితే న్యాయపరమైన సమస్యలు కూడా తప్పవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాలు, అనిశ్చితితో కూడిన తొందరపాటు నిర్ణయాల కారణంగా రాష్ట్ర పురోగతి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు కచ్చితంగా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విధంగా ఉంటాయని భావిస్తున్నట్లు కెటిఆర్ లేఖలో పేర్కొన్నారు.



## ప్రజల కోసం
## అసువులు బాసిన అమరవీరుల త్యాగం చిరస్మరణీయం.చాడ

చిగురుమామిడి సెప్టెంబర్ 15 ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,సాయుధ పోరాటం లేకుంటే హైదారాబాద్ రాష్ట్రం భారత దేశంలో విలీనం అయ్యేది కాదు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అనినిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా త్యాగం చేసిన అమరవీరుల మరణం వృదా కాదని,వారి ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లేందుకు నేటి తరం కమ్యూనిస్టులు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చిగురుమామిడి మండలం ఇందుర్తి, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లె, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాలకు చెందిన అమరవీరుల స్మారక స్తూపాల వద్ద చాడ వెంకటరెడ్డి తో పాటు సీపీఐ నేతలు నివాళులర్పించారు. ముస్కు రాజిరెడ్డి,గునుకుల జనార్ధన్ రెడ్డి,రాంరెడ్డి,కూన ముత్తయ్య స్మారక స్థూపాల వద్ద సీపీఐ జెండాలను చాడ వెంకటరెడ్డి ఎగురవేశారు,ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబు పరిపాలనలో హైదారాబాద్ సంస్థనంను నిజాం నవాబు పరిపాలిస్తున్న కాలంలో ప్రజలను వెట్టిచాకిరీ చేయించుకునే వాడని ,ప్రజలపై, పంటలపై పన్నులు వేసేవాడని, మహిళలపై అఘాయిత్యాలు జరిగేవని వాటిని ఎదిరించడానికి, భూమి కోసం , భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం, దున్నేవానికి భూమి కావాలని, నిజాం నవాబు, రజాకార్ మూకల, దొరల, దేశ్ ముఖ్ ల ఆగడాలను బెదిరించడానికి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్ లు 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని ఆ పిలుపునందుకొని తెలంగాణ ప్రాంతంలో వేలాది గ్రామాల్లో ప్రజలు చైతన్యం అయ్యి వీరొచితంగా రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని ఆ మహత్తర పోరాటంలో దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ షేక్ బందగీ సోయాబుల్లా ఖాన్ లాంటి ఎందరో వీరులు నేలకొరిగారని, ఈ ప్రాంతంలో అనబేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డి లు దళం ఏర్పాటు చేసుకొని నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించారని, సాయుధ పోరాటం ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో 4500 మంది అమరత్వం పొంది పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని, కమ్యూనిస్టుల పోరాటానికి భయపడి 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేశాదని,కమ్యూనిస్టుల పోరాటం లేకుండా హైదారాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయ్యేది కాదని ,చరిత్ర ను వక్రీకరించాలని చూస్తే సీపీఐ చూస్తూ ఊరుకోదని వెంకటరెడ్డి పేర్కొన్నారు . సాయుధ పోరాట స్ఫూర్తితో ఇందుర్తి ప్రాంతంలో ముస్కు రాజిరెడ్డి,గునుకుల జనార్దన్ రెడ్డి,కూన ముత్యాలు లాంటి వారు, ఇందుర్తి రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా పోరాడారని, దొంగ అప్పు పత్రాలను తగలబెట్టారని, వారి పోరాట స్ఫూర్తితోనే నేటికీ ఈ ప్రాంతంలో నిత్యం ప్రజా సమస్యలపై సిపిఐ పోరాడుతుందని భవిష్యత్తులో పోరాటయోధుల ఆశయాలను లక్ష్యాలను సాధించడం కోసం సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్,గూడెం లక్ష్మి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకులు యాకుబ్ అలీ,ముస్కు మాధవ రెడ్డి, గాదె బాల్ రెడ్డి, తేరాల సత్యనారాయణ,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి, ఇల్లందుల రాజయ్య, బోయిని పటేల్,ముద్రకొల రాజయ్య, బూడిద సదాశివ, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, రామంచ, చిగురు మామిడి,బొమ్మనపల్లి గ్రామ శాఖ కార్యదర్శులు ఎం. డి.ఉస్మాన్ పాషా,మంద ఎల్లయ్య, కాత మల్లయ్య, అల్లేపు జంపయ్య, బోయిని సంపత్ నాయకులు,అంజయ్య, మొండయ్య,శ్రీనివాస్ రెడ్డి ,అంజారెడ్డి, బందేల మల్లవ్వ,కేతవ్వ,చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరు చెరువు గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు





**పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.**

**కరీంనగర్ జిల్లా కలెక్టర్,**

**మున్సిపల్ కమిషనర్.**



కరీంనగర్ బ్యూరో (తెలంగాణ వాణి)

మానకొండూరు చెరువును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. సోమవారం జరిగే నిమజ్జనం కోసం ఇక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని కరీంనగర్ కలెక్టర్ ,మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.ఆదివారం మానకొండూరు చెరువును ఎమ్మెల్యేతో కలిసి జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.శోభాయాత్ర సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ,నిమజ్జనం జరిగే ప్రదేశంలో లైటింగ్ ఇతర ఏర్పాట్ల పై ఆయా అధికారులకు సూచించారు.చెరువు వద్ద చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ ( స్థానిక సంస్థలు) ,లక్ష్మి కిరణ్ ( రెవెన్యూ) , మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ ,ఆర్డీవో ,పోలీస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు....గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకుని 16 వ తేది సోమవారం కరీంనగర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన వందలాది గణేష్ విగ్రహాలు మనకొండూరు ,కొత్తపల్లి , చింతకుంట చెరువులో నిమజ్జనం జరుగుతుందని తెలిపారు.అందుకు సంబంధించి జిల్లా ,మున్సిపల్ యంత్రంగం , వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగడానికి ప్రభుత్వము అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు.చరిత్ర లో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వం గణేష్ మండపలకు ఉచిత విద్యుత్ అందించింది తెలిపారు.వేడుకలు ఘనంగా జరగాలని,ప్రజా పాలన లో ఎలాంటి విఘ్నాలు లేకుండా నవరాత్రులు ఘనంగా జరగాలని సానుకూల వైఖరి ఎక్కడ ఇబ్బందులు లేకుండా జిల్లా అధికారులు,మంత్రులు ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయిలో అనేక రివ్యూలు జరిగాయని వెల్లడించారు.మున్సిపల్ యంత్రంగం,అనుబంధ శాఖలు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.గజ ఈతగాళ్లు ,ఫైర్ ,లైటింగ్ ,శాంతి భద్రతలకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తూ సిబ్బంది నిమగ్నై ఉన్నారు..అతిథులు , వీఐపీ వస్తె రెవెన్యూ పరంగా తీసుకోవాల్సిన చర్యలు అన్నీ రకాల శాఖల భాగస్వామ్యం కావాలి ఆదేశించారు.అధికారులు ప్రభుత్వం చేస్తేనే సరిపోదు..మండప నిర్వాహకులు , గణేష్ ఉత్సవ సమితి, విహెచ్పి వారు అందరితో క్షేత్ర స్థాయిలో సమావేశాలు అయ్యాయి అన్నారు.రేపటి నిమజ్జనం కూడా గణేశుడి ఆశీర్వాదం తో విజయవంతంగా కొనసాగుతుంది. అని కోరుకున్నామన్నారు.హైదరాబాద్ లో నిమజ్జనం పై ఎలాంటి సందేహం లేవన్నారు.భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి తో మాట్లాడను వెల్లడించారు.గతంలో హైదరాబాద్ లో భాగ్య నగర్, గణేష్ ఉత్సవ సమితి గతంలో ఎలాంటి ఏర్పాట్లు జరిగాయో ఇప్పుడు కూడా అంతకన్నా ఆధునికతతో అన్ని రంగులతో అన్ని విధాలుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. శాంతి భద్రతలు హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్,పోలీస్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.అయోమయం ఆందోళనలు,కన్ఫుజన్మ అవసరం అవసరం లేదన్నారు.17 రోజు త్వరితగతిన నిమజ్జనం పూర్తి చేయాలి.. ఆరోజు హైదరాబాద్ లో సెలవు దినం అని పేర్కొన్నారు. సెప్టెంబర్ బుధవారం18 వ తేది సచివాలయం పని దినం ఉంది కాబట్టి ఆలోపు నిమజ్జనం ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.10 సంవత్సరాలు అధికారంలో అన్న వారు 10 నెలలోనే అసహనానికి గురై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు.రాష్ట్రం లో శాంతి భద్రతలు , హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు శాంతి భద్రతలకు విఘాతం జరిగితే ఉపేక్షించేది లేదు కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.ఇప్పటికే హైదరాబాద్ కలెక్టరేట్ లో సమావేశాన్ని ఏర్పాటు జరుగుతున్నాయి వెల్లడించారు.17,18 వ తేది వరకు ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు ,ప్రకటనలు చేయడానికి లేదునిమజ్జనం కు సంబంధించి మాత్రమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అని అధికారులకు సూచించారు.పార్టీ ఫిరాయింపుల హైకోర్టు లో ఉంది..అది శాసన సభ చూసుకుంటుంది అని పేర్కొన్నారు.రాజకీయ విమర్శలు చేస్తే కొట్లాడుకోవాలనుకుంటే వినాయక నిమజ్జనం తర్వాతే అని వెల్లడించారు.అందరూ సంయమనం తో ఉండాలి శాంతి భద్రతలకు సంబందించి ఏ పార్టీ అయినా ఉపేక్షించేది లేదు అని తెలిపారు.పరిపాలన చేయడంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యా అని ప్రతిపక్షాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కరీంనగర్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఆయా అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.



## వేములవాడలో తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలు..
### సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ గుమ్మి పుల్లయ్యకు ఘన నివాళులు.

వేములవాడ సెప్టంబర్ 15
(తెలంగాణవాణి వేములవాడ)

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా ఈ రోజు వేములవాడ పట్టణంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని కామ్రేడ్ గుమ్మి పుల్లయ్యకు కామ్రేడ్ కడారి రాములు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు 4500 మంది అమరులై,3 వేల గ్రామాలను విముక్తి చేసి నిజాం నిరంకుశ పరిపాలనను భారతదేశం నుండి పారదోళరన్నారు.1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతంత్రం వచ్చినా నిజాం నవాబు వల్ల తెలంగాణాకు రాలేదని 1948 సెప్టెంబర్ 17 న భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారానే వచ్చిందని అన్నారు.అందుకే వారి యొక్క అమరత్వాన్ని త్యాగాలను స్మరించుకోవడం ద్వార భవిష్యత్ తరాలకు తెలిపేలా చేయడం కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాలో చేర్చాలని అన్నారు.అందుకే సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా వ్యాప్తంగా పట్టణాలు పల్లెలు అన్నిచోట్లా వారోత్సవాలు అధికారికంగా నిర్వహించి వారిని స్మరించడమే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి. వేణు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ.వేణ్ణు కెవి అనసూర్య శాంతక్క దుండ్రపెల్లి రవీందర్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన ఓగులాపూర్ మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి.
### చాడ సమక్షంలో సీపీఐ లో చేరిక.

చిగురుమామిడి ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి సీపీఐ జాతీయ కార్యవర్గం సభ్యులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి సమక్షంలో సీపీఐ లో చేరారు. ఆదివారం మండలంలోని ఇందుర్తి గ్రామ శివారులో గల ముస్కు రాజిరెడ్డి స్మారక స్తూపం వద్ద రాజిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించడానికి ముఖ్య అతిథిగా వచ్చిన చాడ వెంకటరెడ్డి సమక్షంలో జయపాల్ రెడ్డి సీపీఐ లో చేరారు. చాడ వెంకటరెడ్డి జయపాల్ రెడ్డికి సిపిఐ కండువా కప్పినారు.మండలంలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో పార్టీని బలోపేతం చేయడం కోసం, సర్పంచ్ లు,ఎంపీటీసీలు, జడ్పిటిసి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని జయపాల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి కౌన్సిల్ సభ్యులు ఇల్లందుల రాజయ్య, బూడిద సదాశివ, చిన్నస్వామి ఓగులాపూర్ మాజీ సర్పంచ్ బోయిన మొండయ్య, నాయకులు యాకూబ్ అలీ,ముస్కు శ్రీనివాసరెడ్డి,అంజారెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.



## గ్రణనాథుని దర్శించిన స్వచ్ఛంద సేవకులు

నారాయణఖేడ్:సెప్టెంబర్ 15(తెలంగాణ వాణి ప్రతినిధి)

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 4వ వార్డ్ అంబోజీ కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద కాలని వాసులు అంత కలిసి ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద పూజ కార్యక్రమాన్ని కి కాలని వాసుల ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమాన్ని కి హాజరైన గుఌపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుఌపు మచ్చేందర్,అనంతరం వారిని సన్మానించి కాలని పెద్దలు తదుపరి కాలని వాసుల కోరిక మేరకు ఆలయం వద్ద చెట్లు పొదలతో నుండి ఉన్న ప్రాంగణ శుభ్రత కొరకు జెసిబి పనులను కోరగా వారికి సుముఖత వ్యక్తం చేసి సోమవారం ఉదయమే పని పూర్తి చెయ్యాలని వారి సభ్యులకు అదేశించినారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్నాయక్,కృష్ణాపూర్ తాజామాజి సర్పంచ్ క్రిష్ణ రెడ్డి, సీతారాం తాండా తాజామాజీ సర్పంచ్ రాజు,మంగళ్ పేట్ జిఎంఆర్ సంస్థ ప్రతినిధి పుల్కంటి పండరి ముదిరాజ్,షెల్గిరా జిఎంఆర్ సంస్థ ప్రతినిధి జగతి రాజు ముదిరాజ్,4వ వార్డ్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్,సంస్థ ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి మరియు కాలని వాసులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ నేతలు

ధర్మారం :సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి విలేఖరి)

ఆదివారం రోజున తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ శ్రీకారం చేయనున్న నేపథ్యంలో ధర్మారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొల్లి స్వామి, నాయకులు ఎర్రం సంజీవ్, ఇంజపూరి కుమార్, కొప్పర్తి సురేష్ తదితరులు హైదరాబాద్ గాంధీ భవన్ కు తరలి వెళ్లారు.

## జహీరాబాద్ నుండి బీదర్ వెళ్లే నారింజ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం



జహీరాబాద్/టౌన్:
సెప్టెంబర్15( తెలంగాణ వాణి )

జహీరాబాద్ రూరల్ కొత్తూరు నారింజ దగ్గర బైక్ పై వెళ్తున్న యువకులు బస్సును ఓవర్ టాక్ చేయబోయి ప్రమాదానికి గురైన ముగ్గురు యువకులు బస్సు నెంబర్ టీఎస్07 యూజీ 8789 నెంబర్ గల బస్సు జహీరాబాద్ నుండి బీదర్ వెళ్తుండగా ఈ బస్సును ఓవర్ టాక్ చేయబోయి ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలైన ముగ్గురు యువకులు కాళ్లు విరిగి నరకయాతన అనుభవించారు ఈ సంఘటన జహీరాబాద్ పరిధిలోని కొత్తూరు నారింజ దగ్గర ఆదివారం రోజు చోటు చేసుకుంది స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా జహీరాబాద్ మరియు ఝరాసంగం రెండు అంబులెన్సులు సంఘటన స్థలానికి చెరుకుని గాయాల పాలైన ముగ్గురు యువకులను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లామని 108 సిబ్బంది ఈఎంటి శంకర్, పైలెట్ మల్లేష్, తెలిపారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సాయికుమార్ తండ్రి ప్రభు 18 సంవత్సరాలు సిద్దు తండ్రి సంజు కుమార్ 18 సంవత్సరాలు రోహన్ తండ్రి ప్రభు 16 సంవత్సరాలు వీరు బీదర్ నివాసులుగా ఉన్నారని సంఘటన స్థలంలో ఉన్న స్థానికులు తెలిపారు. వీరిలో ఇద్దరు సొంత అన్నదమ్ములుగా ఉన్నట్లు సమాచారం ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

## సంగారెడ్డికి బదిలీ అయినా
### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మన్నెదీనా

ధర్మారం: (తెలంగాణ వాణి విలేఖరి)

ధర్మారం ఆదర్శ పాఠశా ల ప్రిన్సిపల్ గా మన్నెదీనా గత 12 ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారు, 2013 జూలై 9న ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించి సుదీర్ఘకాలం ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపల్ మన్నే దీన సొంత జిల్లా సంగారెడ్డికి బదిలీ అయ్యారు. ధర్మారం మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ప్రారంభమైనప్పటి నుండి ప్రిన్సిపల్ గా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ ప్రిన్సిపల్ పదవికి వన్నె తెచ్చారని పలువురు పాఠశాల తల్లిదండ్రులు అన్నారు, ఆమె పని చేసిన ఈ పాఠశాలలో మోడల్ స్కూల్ కే మోడల్ గా ప్రత్యేక గుర్తింపు తెచ్చారు, ఆదర్శానికి ఆమె ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గా వ్యవహరించినట్లు పాఠశాల అధ్యాపకులు పేరెంట్స్ అంటున్నారు. ఆమె బదిలీ పట్ల విద్యార్థులు దుక్కసంద్రంలో మునిగారు.

## బ్రహ్మోత్సవాల్లో గాథ పారాయణం భజనలు

నారాయణఖేడ్ సెప్టెంబర్ 15(తెలంగాణ వాణి ప్రతినిధి) నారాయణఖేడ్ మండలంలోని. సంజీవన్ రావ్ పేట్ గ్రమామలో లోని శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయం వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగాజరుగుతున్నాయి ,ఇందులో భాగంగా ఆదివారం స్థానిక మండపంలో ఏర్పాటు చేసిన హఖండ హరినామ సప్తహం కార్యక్రమంలోగా గాథ పారాయణం పూజలు భజనలతో ఆలయం మారు మోగిపోయింది ఇందులో హరిభక్త పారాయణనులు అవధూత్ మహారాజ్ గాథ కీర్తనమహోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా..!
## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు

ధర్మారం: సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి విలేఖరి)

అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలను ఆలయన్స్ క్లబ్ ఆఫ్ సౌత్ మల్టీ ఫుల్ కౌన్సిల్ జాయింట్ ట్రెజరర్, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత సిరిపురం సత్యనారాయణ ఆదేశాల మేరకు ధర్మారం సబ్ స్టేషన్ ఇంజనీర్ గా పనిచేస్తున్న అజ్మీర అనిల్ ని ఇంజనీర్స్ డే సందర్భంగా అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా అలయన్స్ క్లబ్ ధర్మారం ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు జరుపుకోవడం జరిగిందని తెలిపారు, ఆయన ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు, ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్, ఉపాధ్యక్షులు కందుల సతీష్, బైరిచంద్రమౌళి ,ఎండి బాబా, బెక్కమ్ అశోక్, సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ స్పీకర్ ను ఆరెకపూడి గాంధీ

హైదరాబాద్ /శేరిలింగంపల్లి సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి విలేకరి )

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేఆరికెపూడి గాంధీ నూతనంగా ఎన్నికైన ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పిఏసిగా నియమితులైన శుభసందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేసిన పి ఎ సి చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని అబి,నందించారు కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాక్షించారుఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకు పిఏసి చైర్మన్ అవకాశం కలి పించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ ఐటీ శాసన సభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకుప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను

# సంపాదకీయం

## మహానగరాన్ని మారుద్దామా?

హైడ్రా కూల్చివేతలతో నిజంగానే కొంతమంది పేదలకు గూడు లేకుండా పోతుండవచ్చు..! మరి హైదరాబాద్ నగరం, నగర పరిసరాల్లో అన్యాక్రాంతమవుతున్న జలాశయాలపై ఎలాంటి సమాధానం చెబుతారు?చెరువులు, కుంటలు మటుమాయం కావడంతో నేటి ముంబై, బెంగళూరు, చెన్నై నగరాల పరిస్థితేంటో మనం చూస్తూనే ఉన్నాం. హైదరాబాద్‌కి కూడా ఆ పరిస్థితి వచ్చేదాకా చూద్దామా? సహజంగా నీరు పల్లం వైపు పోతుందని మన అందరికీ తెలుసు. అది ప్రకృతి ధర్మం. ప్రకృతి నియామవాళికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న వరద బీభత్సాలే సాక్ష్యం. మన పూర్వీకులు మనకు అందజేసిన అద్భుత నీటి వనరులను మనమే మన చేజేతులా నాశనం చేసుకుంటున్నాం. చెరువుల గొలుసుకట్టును తెంపేస్తున్నాం. పట్టణీకరణ ముసుగులో జలశయాల భూములు కొల్లగొడుతూ.. కాంక్రీట్ జంగిళ్లను నిర్మించేస్తున్నాం. వర్షం పడితే చినుకు కూడా భూమిలో ఇంకకుండా, వర్షపు నీరు నిలిచే మార్గం లేక, నగరాల బయటకు వెళ్లే మార్గాలు మూసుకెళ్లడంతో ఒకేసారి వరద తాకిడి పెరిగి లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్న పరిస్థితులను కళ్లారా చూస్తున్నాం. ప్రకృతి ప్రకోపానికి కారణమవుతూ మన వినాశానాన్ని కొని తెచ్చుకుంటున్నాం. ప్రస్తుతం యావత్ దేశ ప్రజానీకం నోళ్లలో నానుతున్న పదం 'హైడ్రా'. మన హైడ్రా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మహానగరాలకు మార్గం చూపుతోంది. చెరువుల అక్రమార్కులపై కటువుగా ఉండక తప్పదన్న సందేశాన్ని, సారాంశాన్ని రేవంత్ సర్కారు నిరూపిస్తోంది. అయితే, చెరువు, శిఖం భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న కొంతమంది పేదలను హైడ్రా కూల్చివేస్తుం డటంపై అనేక విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. వాస్తవమే పేదలకు అన్యాయం జరగడాన్ని ఎవరూ సమర్థించరు. అందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పడం వారికి కొంత సాంత్వన కలిగించే అంశమేనని చెప్పవచ్చు. హైడ్రా



చేపడుతున్న మంచిని తక్కువ చేసి చూడటం మాత్రం సరైంది కాదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను తీసుకురావడం అన్నది రాజకీయంగాను దుస్సాహసమేనన్నది నిర్వివాదాంశం. పైగా అవకాశవాద రాజకీయం రాజ్యమేలుతున్న నేటి పరిస్థితుల్లో.. హైడ్రాను ముందుకు తీసుకెళ్లడానికే నిర్ణయించుకోవడం అభినందించదగిన విషయం. హైడ్రా కూల్చివేతలతో నిజంగానే కొంత మంది పేదలకు గూడు లేకుండా పోతుం డవచ్చు..! మరి హైదరాబాద్ నగరం, నగర పరిసరాల్లో అన్యాక్రాంతమవు తున్న జలాశ యాలపై ఎలాంటి సమాధానం చెబుతారు? చెరువులు, కుంటలు మటుమాయం కావడం తో నేటి ముంబై, బెంగళూరు, చెన్నై నగరాల పరిస్థితేంటో మనం చూస్తూనే ఉన్నాం. హైద రాబాద్‌కి కూడా ఆ పరిస్థితి వచ్చేదాకా చూద్దా మా? ఇప్పటికే, హైదరాబాద్ ఆ నగరాలకి భిన్నంగా ఏం లేదు. కాస్త బెటర్‌గా మాత్రం పోల్చి చెప్పవచ్చు. నాలాలు, చెరువులను, కుంటలను రాజకీయ నేతలు తమ పలుకుబడితో ఎప్పటికప్పుడు మింగేస్తూ వచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డగోలుగా చెరువుల పక్కన భూములు కొనుగోలు చేసి.. లేక్ వ్యూల పేరుతో శిఖం భూములను కొల్లగొట్టారు ఇది నిజం కాదా..? హైడ్రాను తప్పుబట్టేవారు.. భూ ఆక్రమణలకు పాల్పడిన వారి గురించి మాట్లాడటం లేదెందుకు? వందల చెరువుల్లో వేల ఎకరాల శిఖం భూములు ఆక్రమణలకు, అన్యాక్రాంతమవు తూ బడా నేతలు, వారి బినామీ, రియల్టర్ల చేతుల్లోకి వెళ్లి ఆకాశ హార్మ్యాలు వెలుస్తున్న వాటిపై ఏం సమాధానం చెబుతారు? చెరువుల ఆక్రమణలకు ఎవరో ఒకరు.. ఎప్పుడో ఒకప్పుడు గట్టి నిర్ణయం తీసుకోకుంటే.. పట్టణీకరణ ప్రమాదంలో పడదా? మహానగరం.. మహానరకంగా మారదా..? గొప్ప సిటీగా చెప్పుకుంటూ.. చిన్న వర్షానికే అతలాకుతలం అయితే.. అంతర్జాతీయంగా అపహాస్యం పాలవడం ఖాయం కాదా? ఇవన్నీ హైడ్రాపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్న సోకాల్డ్ మేధావి వర్గం, రాజ్యాంగ బద్ధ పదవుల్లో కొనసాగుతున్న నాయకులు ఆత్మ సాక్షిని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. చెరువుకి గరిష్ట సామర్థ్యం కలిగి ఉన్నప్పుడు ఎంత విస్తీర్ణంలో నీరు ఉంటుందో అక్కడి వరకు చెరువు పరిధిగా నిర్ణయించడం జరుగుతుంది. దీన్నే ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్ టీఎల్‌గా) చెబుతారు. ఇరిగేషన్ శాఖ రూల్స్, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ తీర్పు ప్రకారం ఈ ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టంగా పేర్కొన్నాయి. శిఖం భూముల్లో పట్టాలు కలిగి ఉన్నప్పటికి వ్యవసాయం చేసుకోవాలి గాని నిర్మాణాలకు అనుమతి ఉండదు. ఇక బఫర్ జోన్లని కుంటలు/చెరువుల/సరస్సులు/నదులు/ నాలాలు, కెనాల్ లు జలాశయాల స్వభావం, విస్తీర్ణం బట్టి విభజించబడుతాయి. చట్టప్రకారం బఫర్ జోన్లో కూడా ఎలాంటి భవన నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ గ్రీన్ కారిడార్ లాంటివి డెవలప్ చేసుకొనే వెసులుబాటు ఉంది. ఏ అధికారి అయినా నిబంధనలను అతిక్రమించి ప్రభావాలకు లొంగి అనుమతులు ఇస్తే అక్రమాలు సక్రమాలు కాజాలవన్నది గుర్తిం చాలి. అలాంటి అధికారులు ఏ స్థాయిలో ఉన్నా శిక్షార్హులే. ఇప్పుడు హైడ్రా కూల్చివేతలపై ప్రధానంగా వస్తున్న విమర్శలు పేదల ఇళ్లు కూల్చుతున్నారని.. అందుకే ప్రభుత్వం జలాశయాలు, ప్రాజెక్టులు కట్టినప్పుడు ముంపు గ్రామాలకు పునరావాసం కల్పిస్తున్న మాదిరిగా పేదలు.. చెరువులు, కుంటల్లో నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఆశ్రయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలా అయితేనే హైడ్రాను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వానికి ప్రతిబంధకాలు తొలుగుతాయి. జలాశయాల భూముల పరిరక్షణకు కఠిన నిర్ణయం తీసుకుంటున్న ప్రభుత్వం పేదలకు గూడు లేకుండా చేసిందన్న విమర్శలు, అపవాదులను మూటగట్టుకోకుండా చూసుకోవాలి. ముఖ్య మంత్రి హైడ్రాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తామన్న ప్రకటన స్వాగతించదగినదే.

## రోడ్డు మధ్యలో ఎర్పడిన గుంతను పరిశీలించిన కార్పోరేటర్

హైదరాబాద్ (తెలంగాణ వాణి విలేకరి )

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోచందానగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ లో రోడ్డు కుంగి ఎర్పడిన భారీ గుంత ప్రాంతాన్ని స్థానికులు స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు ఓపెన్ నాలాలోని నీరు డ్రైనేజీ మ్యాన్ హెూల్ లోకి చేరడంతో 5 మీటర్ల పొడవు,2 మీటర్ల లోతులో రోడ్డు కుంగిపోవడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారురోడ్డు పై ప్రయాణించే వాహనదారులు పాదచారులకు గుంత వైపు వేళ్లకుండా గుంత చుట్టూ బారికేడ్లు ఎర్పాటుచేసి భద్రత చర్యలు చేపట్టాలన్నారు

## గణనాధుని దర్శించుకున్న

**అల్ఫోర్స్ విద్యాసంస్థలు చైర్మన్ వి.నరేందర్ రెడ్డి.**



కరీంనగర్ బ్యూరో

సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి)

కరీంనగర్ లోని గణేష్నగర్, విద్యనగర్ మరియు సూర్యనగర్ గణపతి మండపాల్లో నిర్వహించిన పల్లకిసేవలో పాల్గొన్న 'అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి.విఘ్నాలకు అధిపతి గణనాధుడని ఆ గణేశున్ని ఆరాధించినవారికి ఎన్నో లాభాలు చేకూరుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి. పేర్కొన్నారు.విశేషంగా, విద్యుత్కాంతుల నడుమ నిర్వహింపబడిన పల్లకి సేవ కార్యక్రమాలకుముఖ్యఅతిథిగా హాజరై భక్తులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం వేదబ్రహ్మణులు వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడురు... గణపతి పూజల్లో విశేషంగా పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని అదృష్టమని చెప్పారు. స్వామి వారిని పూజించినవారికి సకల శుభాలతో పాటు అర్యోగం సిద్దిస్తూందని తెలుపుతూ ప్రతి ఒక్కరు సాంప్రదాయలను గౌరవిస్తూ పలు పూజాది సేవ కార్యక్రమాలను చేయాలని కోరారు. అదే విధంగా శివుని తనయునిగా విఘ్నేశ్వరుడు సకల భాధలను నివారిస్తారని మరియు శక్తిని ప్రసాదించి శక్తివంతులుగా తీర్చిదిద్దుతాడని అన్నారు. శ్లోకాలు వ్రతకల్పం చాలా మహిమాన్వితమైనదని కొనియాడారు.గణపతి నవరాత్రులు అనగానే సంతోషం, బంధుత్వం, అప్యాయత, సోదరభావం ఆనందం వెల్లివిరుస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరు ఆ ప్రధమపూజ్యుని సేవలో తరించి నూతన ఒరవడిని రచించి అత్యుత్తమ జీవితాన్ని గడపాలని సూచించారు. స్వామి వారి విశిష్టత వర్ణింపలేనిదని తెలుపుతూ ప్రతి నిర్వహకుడు వచ్చే సంవత్సరం నుండైనా మట్టిగణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షులుగా ఉండాలని కోరారు. రాబోయేటువంటి పట్లభద్రుల ఎంఎల్సి ఎన్నికలో విజయం సాధించే దిశగా అడుగులు వేసి నూతన చరిత్ర సృష్టించాలని మండపాల కార్యవర్గాలు నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధింత గణపతి మండపాల నిర్వహకులు, కాలనీవాసులు మరియు అల్ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి వైద్య సేవలు గ్రామీణ స్థాయిలో హర్షణీయం

**ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ ఎం ఎల్ ఏ**



కోరుట్ల ఆర్ సి సెప్టెంబర్ 15

(బీతెలంగాణ వాణి ప్రతినిధి )

పేద,సాధారణ, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచ స్థాయి వైద్య ప్రమాణా లతో కూడుకున్న నిష్ణాతులైన వైద్య బృందం ఆధ్వర్యంలో ఆదివారం రోజున పట్టణంలో డాక్టర్ మనోహర్ రావు భవన సముదాయంలో అత్యాధునిక వసతులతో 50 పడకల ఆసుపత్రి కరీంనగర్ లో గల ప్రముఖ వైద్య సంస్థ అయిన రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోరుట్ల ఎంఎల్ఏ డా. కె . సంజయ్ కుమార్, జగిత్యాల ఎంఎల్ఏ డా. ఎం. సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జె. నర్సింగరావు , వివిధ డాక్టర్లు, ప్రముఖులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఇట్టి రేనె ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ సెంటర్ లో అన్ని ప్రాణాపాయ ప్రాణాంతకమైన రోగాలకు చికిత్స అందుబాటు లో ఉంటుందని రెనె గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్. బంగారి స్వామి తెలియ జేసినారు. ప్రాణాపాయ స్థితి లో అత్యవసర వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు కోరుట్ల పరిసర ప్రాంత ప్రజలు ప్రయాణం చేసి చికిత్సలో ముఖ్య పాత్ర పోషించే విలువైన సమయాన్ని వృధా చేసుకుని ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి, ఇట్టి రెనె ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సెంటర్ లో రోగిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే ఎమర్జెన్సీ వైద్య బృందం, క్రిటికల్ కేర్ డాక్టర్లు, అత్యాధునిక వెంటి లేటర్ సదుపాయాలు, ఆప రేషన్ థియేటర్లు సుమారు 20 క్రిటికల్ కేర్ పడకలు అందు బాటులో ఉన్నాయని తెలియ జేయడం జరిగింది కావున పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవ కాశాన్ని ఉపయోగించుకొని వెలకట్టలేని ప్రాణాలను కాపాడుకోవాలని మరియు పేద, సాధారణ, మధ్యతరగతి వారికి అందుబాటు ధరలలో ఈ వైద్యం అందించడం జరు గుతుంది అని ప్రముఖ వైద్యులు డాక్టర్ వై. అనూప్ రావు తెలియజేశారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



పెగడపెల్లి:సెప్టెంబర్15(తెలంగాణ వాణి ప్రతినిధి)

పెగడపల్లి మండల పరిసర గ్రామాలలో ఉన్నటువంటి వినాయక భక్తులందరూ నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ పై అధికారుల సూచనలను పాటిస్తూ రాత్రి 10 గంటల లోపే నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మరియు నిమజ్జన సమయంలో అతి ఎక్కువ సౌండ్ సిస్టం (%ణయి%) లను ఉపయోగించరాదని ఎవరైనా ఇట్టి ఆజ్ఞలను ధిక్కరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని పెగడపల్లి పోలీసులు సూచించడం జరిగింది.

## రేనే వైద్య సేవలు అభినందనీయం

**శికారి గోపికృష్ణ రాష్ట్ర కార్యదర్శి**



కోరుట్ల అర్ సి సెప్టెంబర్ 15

తెలంగాణ వాణి ప్రతినిధి

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెనె ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ సెంటర్ ను ఆది వారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేముల వాడ నియోజ కవర్గ శాసన సభ్యు లు ఆది శ్రీనివాస్,ఎం ఎల్ సి జీవన్ రెడ్డి ,జగిత్యాల ఏం ఎల్ ఏ సంజయ్ కుమార్, స్థానిక ఏం ఎల్ ఏ సంజయ్ కుమార్ , కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు ల చే ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భం గా కోరుట్ల నర్సింగ్ హెూం అధినేత,డా అనూప్ రావ్ ,శ్రీమతి స్వేతి అనూప్ , రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మెన్ డా బంగారి స్వామి, కోరుట్ల ఐ ఎం ఏ అధ్యక్షులు రేగొండ రాజేష్ వీరికి అభినందనలు తెలిపిన వారిలో సీనియర్ పాత్రికే యులు,బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ ,బి సి యువజన సంఘం తెలంగా ణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ లు ఉన్నారు .

## ప్రతి ఇంటి లో నుండి బీజేపీ సభ్యులు ఉండాలి



చిగురుమామిడి సెప్టెంబర్ 15 ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, బొమ్మనపెల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు తీరును పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు బొమ్మనపెల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు చేస్తున్న సభ్యత్వ నమోదు గురించి అడిగి తెలుసుకొని సభ్యత్వం సరైన పద్ధతిలో ,తొందరగా ఏవిధంగా చేయాలో అదేవిధంగా ప్రతికుటుంబంలో బీజేపీ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మార్గదర్శనం చేసిన కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడిపెల్లి శ్రీనివాస్ గౌడ్,సభ్యత్వ కన్వీనర్ అచ్చ రవీందర్,కో కన్వీనర్ కంది శంకర్,బూత్ అధ్యక్షులు నిమ్మ రమాకాంత్ రెడ్డి,ఆరేళ్ల శ్రీనివాస్,మామిడి రమేష్ మాచమల్ల బుజన్న,నరేందర్ రెడ్డి,దరిపల్లి రమేష్ సుకోషి వేణు రంజిత్ శశి అరుణ్ ఆంజనేయులు మామిడి రమేష్ పసుల రాకేష్ చట్ల నాగరాజు ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు

## నిమర్జన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి సెప్టెంబర్ 15(తెలంగాణ వాణి ప్రతినిధి)

పెద్దపల్లి పట్టణంలో సోమవారం రోజున వినాయక నిమజ్జనం సందర్భంగా ఎల్లమ్మ గుండమ్మ చెరువును సందర్శించి నిమర్జన ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమర్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని చర్యలు తీసుకోవాలని రామగుండం సీ.పీ, పోలీసు యంత్రాంగానికి మరియు మున్సిపల్ శాఖ అధికారులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..తొమ్మిది రోజులు ఎంతో నిష్ఠతో పూజించిన ఆ గణనాథుని నిమర్జనం సందర్భంగా నిమర్జన వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేశామని ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి సూచనలు చేశారు. పెద్దపల్లి ప్రజలు అందరూ నిమర్జనానికి సంబంధించిన సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనర్ సీపీ శ్రీనివాస్, డిసిపి చేతన, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ , పోలీస్ ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులు, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనానికి అందరూ సహకరించాలి

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



మానకొండూర్: ఆర్ సి సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి)గణేష్ నిమజ్జనానికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనానికి మండపాల నిర్వహకులు, ప్రజలు సహకరించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మానకొండూరు చెరువు వద్ద జరిగే నిమజ్జన ఉత్సవాల ఏర్పాట్లను ఆదివారం మంత్రి పరిశీలించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. అందరి సహకారంతో నిమజ్జన ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొనాలని కోరారు. కరీంనగర్లో టవర్ సర్కిల్ వద్ద తొలి వినాయక ఊరేగింపు 6 గంటలకు మొదలవుతుందని, సకాలంలో ఊరేగింపు ప్రారంభించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలకు అందరినీ ఆహ్వానించాలని, అందరూ ఈ ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. రెవిన్యూ, మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నిమజ్జనం రోజున మానకొండూరు గ్రామపంచాయతీ ఆవరణలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిమజ్జనం పూర్తయ్యేంతవరకు అధికారులంతా అందుబాటులోనే ఉండాలని కోరారు. అవసరమైతే షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

## పి సి సి రథసారథి కి అభినందనలు తెలిపిన జువ్వాడి



కోరుట్ల అర్ సి సెప్టెంబర్ 15

( తెలంగాణ వాణి ప్రతినిధి )

ఆదివారం రోజున హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గా మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు .

## గణనాథుని కి ప్రత్యేక పూజలు

**జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి**



కోరుట్ల అర్ సి సెప్టెంబర్.15

(!తెలంగాణ వాణి ప్రతినిధి )

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణ భీముని దుబ్బాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టెంకాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పూజల్లో ప్రథమ పూజను ఆదిదేవుడు అయినటువంటి గణనాథుడికి ముందుగా చేయడం జరుగుతుందని అలాంటి గణనాథుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఆ గణనాథుని కృపా కటాక్షం వల్ల అష్టైశ్వర్యాలు ఆయురారో గ్యాలు కలుగుతాయని తెలిపారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్య నారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి పేస్ ఛైర్మన్ భూమా రెడ్డి కౌన్సిలర్ ఎంబేరి నాగభూ షణం తిరుమల వసంత గంగాధర్ గంధం గంగాధర్ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు సంఘ లింగం వెంకటేశం ముత్యాల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## లోయర్ మానేరు డ్యామ్ గేట్లు ఎత్తివేత

మానకొండూర్ :ఆర్ సి సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి)ఉన్నతాధికారుల సూచనలు మేరకు సోమవారం ఉదయం 9.00 గంటలకు లోయర్ మానేరు డ్యామ్ ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి సుమారు 5000 క్యూసెక్కుల నీటిని మానేరు నది లోనికి వదులుటకు ఆదివారం జరిగిన ఉన్నత స్థాయి అధికారుల సమావేశంలో నిర్ణయం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రెవిన్యూ , పోలీస్ శాఖ అధికారులు తగు ముందు జాగ్రత్త చర్యలు తీసొకొవలసిందిగా మరియు గ్రామాలలో దండోరా వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు గాని ,గొర్రెలు మొదలగునవి వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రె కాపరులు మరియు రైతులు వెళ్లకుండా అప్రమత్తం గా ఉండవలెనని కోరారు. లోయర్ మానేరు జలాశయం దిగువ పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయవలసిందిగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులకు పోలీస్,రెవెన్యూ అధికారులకు మరియు ప్రజప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.



## కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరగదు

మెదక్ జిల్లా సెప్టెంబర్ 15: (తెలంగాణ వాణి విలేకరి)
మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగబోయే ప్రజావాణి సోమవారం రోజున మిలాద్-ఉన్ నబి పండగ సందర్భంగా ప్రభుత్వం సెలవు దినముగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు ప్రజావాణి కి సంబంధించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజల సమస్యల కోసం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని 16-09-2024 సోమవారం మిలాద్-ఉన్ నబి పండగ సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని కావున సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించడం జరగదని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సూచించారు

## ఇన్సూరెన్స్ చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్ జిల్లా సెప్టెంబర్ 15: (తెలంగాణ వాణి విలేకరి)
మెదక్ జిల్లా హవెలి ఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దిరాములు ఇటీవల ప్రమాదవశాస్తూ పిడుగు పడి చనిపోయారు.అతను బిఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ ఇన్సూరెన్స్ చేశారు, నామిని అయిన శెట్టబోయిన సిద్దిరాములు భార్య బాలమణి కి 2 లక్షల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వారి ఇంటికి వెళ్లి ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండత భరోసా నిస్తుందని అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు,మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి,శమ్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నిజ్జని లింగం, నాయకులు ,రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, రవి, సిద్దిరాములు, రాజయ్య ,దుర్గయ్య, కిష్టయ్య గౌడ్, పోచయ్య,మైలి లక్ష్మీనారాయణ బాలేష్, మహేష్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వినయ్ రాకేష్, అనిల్, ప్రవీణ్ గౌడ్ చంద్రకాంత్ రెడ్డి, సాత్విక్ రేడ్డి,కాసుల బాను,చాకలి బాబు, మరియు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి కాలనీ అసోసేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్

హైదరాబాద్/శేరిలింగంపల్లి



సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి విలేకరి )
శేరిలింగంపల్లి నియోజకవర్గం లోకొండాపూర్ డివిజన్ లో రాజా రాజేశ్వరి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక పూజలోజి కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొనటం జరిగింది ఈ సందర్భంగాఆ గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలనిప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు

## రేనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ కి పుష్పగుచ్ఛం అందజేత

**ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**

కోరుట్ల అర్ సి సెప్టెంబర్ 15
(బీతెలంగాణ వాణి ప్రతినిధి )
పట్టణంలో నూతనంగా రెనే హాస్పిటల్ ప్రారంభోత్సవ శుభ సందర్భంగా జగిత్యాల జిల్లా టి ఎస్ టీ యు ఉపాధ్యాయ సంఘ శాఖ తరపున రేనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డా: బంగారి స్వామి ని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమలో టి ఎస్ టీ యు ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు,జిల్లా ఉత్తమ ఉపా ద్యాయ పురస్కార గ్రహీత మామిడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకులు ఆల్లె పరమేశ్వర్ సంకే చంద్ర శేఖర్ టి ఎస్ టీ యు సంఘం బాద్యు లు చౌడారపు విష్ణు కట్కం సురేందర్ బోగ శ్రీధర్ కుమార్ మహేందర్ రావు వాసు దేవ్ ప్రశాంత్ లు పాల్గొన్నారు

## విఘ్నేశ్వర వీడ్కోలికా



కోరుట్ల టౌన్ సెప్టెంబర్ 15
(తెలంగాణ వాణి)
వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఆదివారం వినాయకుని శోభాయాత్రలో భక్తులు పాల్గొని సాంప్రదాయపు నృత్యాలతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆదివారంతో 9 రాత్రులు పూర్తి చేసుకున్న విగ్నేశ్వరుని శోభయాత్ర అంగరంగ వైభవంగా నగర పురవీధుల గుండా ఊరేగింపు చేసి సాంప్రదాయ దుస్తులతో స్వామివారిని వైభవంగా వీడ్కోలు పలికారు..

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్.

**జిల్లా కలెక్టర్, మేయర్, మున్సిపల్ కమిషనర్.**



కరీంనగర్ సెప్టెంబరు15 (తెలంగాణ వాణి ప్రతినిధి)
కరీంనగర్ లోని చింతకుంట లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్. జిల్లా కలెక్టర్, మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కరీంనగర్ ఎమ్మెల్యే మాజీమంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ...కరీంనగర్ కు మూడు దిక్కుల బ్రహ్మాండమైన ఏర్పాట్లు అధికారులు చేశారన్నారు. కొత్తపల్లి, చింతకుంట,మానకొండూర్ ఏర్పాట్లు చేశారని వెల్లడించారు. ఎలాంటి అవాంతర సంఘటన జరగకుండా గణేష్ నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. అధికారులకు అన్ని విధాలుగా మేయర్ కమిషనర్ సహకరిస్తారని సంబంధిత అధికారులు కూడా అందుబాటులో ఉండి సహకరించాలని తెలిపారు. సకాలంలో నిమగ్నం జరుపుకోవాలని ఇలాంటి ఘర్షణలు విద్వేషాలు జరగకుండా భక్తిశ్రద్ధలతో నిమగ్నం చేసుకోవాలని పేర్కొన్నారు. రాజకీయ కాకుండా నిమగ్నం సజావుగా సాగాలని ప్రభుత్వానికి అధికారులకు సహకరిస్తామని నిమగ్నం రోజున జిల్లా యంత్రాంగం పూర్తిగా పర్యవేక్షణలో నిమగ్నమై ఉంటారని మేమందరం అందుబాటులో ఉండి సహకరిస్తామని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ శాసనసభ్యులు మాజీ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డిప్యూటీ మేయర్, నగర జిల్లా అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటిక చూడడానికి బాల్కొండ వెళ్దాం



నిజామాబాద్:సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి)
"సంఘం శరణం గచ్చామి" నాటిక కళా ప్రదర్శన కరపత్రం ఆవిష్కరణ జరగింది. ఆదివారం సాయంత్రం జిల్లా నిజమాబాద్ సిటీ కంటేశ్వర్ తెలంగాణ ఉద్యమ పితమహుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయంకర్ సార్ విగ్రహం సాక్షిగా పలు సంఘాల ఆధ్వర్యంలో విడుదలైంది. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే "సంఘం శరణం గచ్చామి" అనే నాటికలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఆయన లక్ష్యంపై కళా ప్రదర్శన బాల్కొండలోని ఎం. కె గార్డెన్ లో సెప్టెంబర్ 21న సాయంత్రం 6:గంటలకు జరగను న్నట్లు తెల్పారు. ఓ గంట ముప్పై నిమిషాల నాటిక చూడడానికి జిల్లాలోని ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు భారీ సంఖ్యలో హాజరు కావాలని ఈ సందర్భంగా జిల్లా అంబేడ్కరైట్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుద్దిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బి.ఎస్.ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ భాగ్యవాన్,వర్ని రోడ్ మాల సంఘం అధ్యక్షులు రాంచందర్ గైక్వాడ్, అశోక్ వాహ్మారే,రాజు టోన్పే,సీమ గంగాధర్,రాజేందర్ కాంబ్లే, బి.ఎస్.ఐ నేత అంతేశ్వర్ వాగ్మారే,గోపాల్ కాంబ్లే,రాజరత్న భాగ్యావాన్,డ్రామా నిర్వాహకులైన డి.ఎల్ మాలజీ,డాక్టర్ ఎ.చిరంజీవి, మూల్ నివాసి మాలజీ పాల్గొ న్నారు.

## ఇదో! వంచన పర్వమేనట..

వంచన పర్వం...ఇదే
ఎక్కడ అదే
సత్యమేందో తెలిసి
వంచి ఉంచబడుతరు
అంటు ముట్టు
అంటరాని వారిగ
దూరం అంటూ
ఊంచబడుతరు

మన నొదటి రాతనో"
విధిని దాటించుకోగ
వినయ వెదేయతల
వరాల చెట్టును ఎక్కించి
పాదాల క్రిందికి
తెచ్చుకోబడుతరుజి
అక్కడ దేవతలుంటరట
ఏం ఇంకెక్కడ
ఆ దేవతలకు స్థానంలేదా
ఇంతకు ఆ భూమి ఎక్కడ ఉంది
మన దేవతల స్థానం ఎక్కడ
పాదాలక్రిందనే ఉన్నాక
గుళ్లు గోపురాది
మతాలకో రీతిన కొలిచే
ఆ మహిమల
మందిరాలెందుకు

కాకి ముక్కన పుణ్యం
నిండి ఉన్నాక
కర్మఫలం కోసం
ఆ కాల్లు మొక్కడే యజమైతే
తప్పకుండా ఆవుపెండను
నేలకు రాసి నెయ్యిపూసి
గరిక ఉంగరాలతో గంగ జలంతో
వాళ్ల కాళ్ళే కడుగుతం
పసుపు కుంకుమలద్ది
ఆ నీళ్లను నెత్తిన చల్లుకుని
చక్కగ గుండు కొరిగించుకుని
చంకలవారికై మా ఆస్తి
మూటలను పెట్టుకుని
మా అస్థిత్వం ఒదులుకుని
ఆ పాదాలనే మొక్కుతం
భక్తిన కండ్లకు అద్దుకుంటం..

సకల పాపం సర్వారిష్టాలు
అక్కడే పోయాక
పుణ్యం పురుషార్థం దక్కాక
పారే గంగలో కలపడం ఏంటో
వాళ్ళకే పప్పు బియ్యం
చింతపండు గుమ్మడి
మిరప నువ్వులు పువ్వులతో సహ"
ఆనగపుకాయతో లుంగి లంగ
కండువ పంచ గుడ్డలిచ్చి
పదుగురికి షడ్రుచుల
పంచభక్షాలతో సంతుష్టిని చేసాక
ఆన్లైనులో వెళ్లినట్లే
మాకుపట్టిన శని అంత వెళ్లాక
మళ్లీ వాకిళ్లు ఎండబెట్టుడు
గూడో"గృహాలను ఇడుచుడెందుకు
పాప యజాలు చేసుడు ఏంది
ఇది వంచన పర్వం కాదా!?

సాటిజనులకుజి
సత్యం తెలియనియ్యక
తెలిసినా పిలిచినా రాని
వరాల చెట్టునెక్కించి
గ్రహ గతులను మారుస్తమని
వంచి ఉంచుకోవడం
సంస్కృతి సాంప్రదాయం మాటున
ఆధిపత్యపు అంచున
కచ్చితంగా వంచన పర్వమే మరి
కాదో అవునో మీరే చూసుకోండి



..ఇక.మీ...యుగంధర్ జనగాని

## మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి ని సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు

పరకాల సెప్టెంబర్ 15 తెలంగాణ వాణి:



హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర కమిటీ బొడ్రాయి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా 8వరోజు నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులు హాజరైన మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి కి కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. విఘ్నేశ్వరా కమిటీకి శాశ్వత రేకుల షెడ్డు నిర్మించి ఇచ్చినందుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదానం.



కోదాడ: సెప్టెంబర్ 15(తెలంగాణ వాణి ప్రతినిది)

గణేష్ నవరాత్రులు ఆధ్యాత్మికతకు ప్రతికలని కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ కొండూరు జయపాల్ రెడ్డి అన్నారు. నయా నగర్ లో గల సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానానికి దాతగా సహకరించి అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని వారిని అభినందించారు యువత చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. నయా నగర్ లో తమ నాలుగు వీధుల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని.సుమారు 3000 మందికి పైగా అన్నదానంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో విగ్రహ దాత కొల్లు రామ తులసి, అల్పాహారం దాత మల్లేశ్వరి, కమిటీ సభ్యులు కక్కినేని రాముడు, కక్కిరేణి నరేష్, పి శ్రీ చరణ్, పి గురుస్వామి, బొలిశెట్టి కృష్ణయ్య, పెద్ద లచ్చయ్య, షేక్ సలీం, షేక్ మీరా, మమత స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోదాడ ఉత్తమ్ పద్మావతి నగర్ లో మహా అన్నదానం.

కోదాడ: సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి ప్రతినిది)
కోదాడ పట్టణ పరిధిలో గల ఉత్తమ్ పద్మావతి నగర్ గణేష్ నవరాత్రుల ఉత్సవాల భాగంగా ఏర్పాటు చేసినటువంటి మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పార సీతయ్య ప్రారంభించి మాట్లాడారు. లోక కళ్యాణం కోసం జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు అన్నదానం మహా పుణ్య కార్యమని దీనిని మహా ప్రసాదంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తమ్ పద్మావతి కాలనీ కన్వీనర్ ఎడవల్లి బాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు కొంపెల్లి మంగయ్య, ప్రధాన కార్యదర్శి దున్న వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు మేడవరపు అశోక్, వేమూరి నాగేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొంపెల్లి శీను, మారేపల్లి పాపారావు, కమిటీ సభ్యులు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో బీజే పి శ్రేణులు కష్టపడాలి - గంగాడి కృష్ణారెడ్డి

**- కార్యకర్తలకు కట్కూరి అశోక్ రెడ్డి దిశా నిర్దేశం**

కమలాపూర్ తెలంగాణ వాణి ప్రతినిధి ( సెప్టెంబర్ 15
బారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు లో కరీంనగర్ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని కరీంనగర్ బిజెపి పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కమలాపూర్ మండల పరిధిలోని భీంపెల్లి గ్రామం లో బీజేపి పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీజేపి కార్యకర్తల శ్రమతోనే నేడు బిజెపి ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిలో ఉందని ఆయన అన్నారు. గతంలో కమ్యూనిస్టు చైనా పార్టీ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంటే దాన్ని అధిగమించి నేడు భారతీయ జనతా పార్టీ 18 కోట్ల మంది కార్యకర్తల బలంతో ప్రధమ స్థానానికి చేరుకుందని ఆయన అన్నారు. ఇటీవల ప్రారంభించిన సభ్యత్వ నమోదులో దేశవ్యాప్తంగా కొత్తగా రెండు కోట్ల మంది నూతన సభ్యత్వాలు స్వీకరించారని ఆయన తెలిపారు. అలాగే దేశ సంక్షేమం అభివృద్ధి బీజేపి తోనే సాధ్యమని , అందుకే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , బిజెపిలో చేరడానికి దేశవ్యాప్తంగా అనేక మంది ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. గల్లీ నుండి మొదలుకొని ఢిల్లీ వరకు పార్టీ జాతీయ నాయకత్వం సభ్యత్వ నమోదు కోసం తగిన కసరత్తు చేసిందని, అందులో భాగంగానే బిజెపి శ్రేణులంతా సభ్యత్వ నమోదుపై తగిన దృష్టి సారించి ముందుకు కొనసాగుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాను సభ్యత్వ నమోదులో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి పార్టీ శ్రేణులంతా మరింత కష్టపడాలని ఆయన ఈ సందర్భంగా బీజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, హుజురాబాద్ సభ్యత నమోదు కన్వీనర్ లు నరసింహ రాజు, వెంకట్ రెడ్డి, జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ బండి కోటేశ్వర్, మండల కోఆర్డినేటర్ లు భూపతి ప్రవీణ్, భోగి బిక్షపతి, హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, హన్మకొండ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కనుకుంట్ల అరవింద్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్, హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గూడూరు ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు గొర్రె మధుసూదన్ రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి రాజ్ మహమ్మద్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బూర కుమార్ స్వామి, సీనియర్ నాయకులు మంద కుమార్, పులి సాంబయ్య, జక్కుల రమేష్, మంద రాజేశం, ఎండి చోటే మియా, వాసాల సత్యం, పబ్బు సంతోష్, చింతల రంజిత్, చింతల సుభాష్, ఎగ్గోజి శ్రీనివాస్, అపరాజ శ్రీనివాస్, సముద్రాల మొగిలి, సముద్రాల రవి, ఎం శ్రీనివాస్, బండారి చంద్రమౌళి, జక్కుల బాలరాజు, బచ్చల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రంగిడిపల్లి ఆర్టిఐ గ్రామ కన్వీనర్ గా బీనవేని ఓదెలు గౌడ్



టేకుమట్ల సెప్టెంబర్ 15
తెలంగాణ వాణి ప్రతినిధి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ ,గ్రామ కన్వీనర్ గా,బీన వేణ ,ఓదెలు,ను నియమించినట్లు(,య,ఎఫ్,) ఫర్,లిఆర్టిఐ ,మండల, అధ్యక్షుడు, మార్క శరత్ బాబు తెలిపారు అనంతరం ఓదెలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం గా పనిచేస్తుందని గ్రామీణ స్థాయిలో అవినీతి అధికారులను ప్రశ్నించే గొంతుకనై పని చేస్తానని అన్నారు నన్ను ఎంపిక చేసిన మండల అధ్యక్షుడు శరత్ బాబుకు మరియు జిల్లా కమిటీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

## పతిపల్లెలో ఎర్రజెండా రెపరెపలాడాలి

**సమస్యలులేని గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం**



సుజాత నగర్ తెలంగాణా వాణి సెప్టెంబర్ 15
మండలం లో పల్లెప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి జరుగుతోందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దెందుకు నిరంతర కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురం గ్రామపంచాయతి చిమ్నాతండాలో కూనంనేని సమక్షంలో 60 కుటుంబాలకు చెందినవారు సిపిఐలో చేరారు. వీరికి కూనంనేనితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన గ్రామస్థాయి సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని అభిరుద్దివైపు ఉరకలు వేయిస్తానని, రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి జాగురుతోందన్నారు. ప్రతి పల్లెలో ఎర్ర జెండా రెపలాడటం ఖాయమని, నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు ప్రజలకు సేవలందించడం ద్వారా పార్టీని మరింత విస్తరించాలని సూచించారు. కాగా గ్రామానికి చెందిన బోద రమేష్, అజ్మీర కళ్యాణ్, సీతారాం, అమ్ము, భూక్యా రమేష్, తేజావత్ రాజేష్, వెంకటేష్, బానోత్ కుమార్, హజ్జి తదితరు 60 కుటుంబాలు సీపీఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, మండల నాయకులు తాళ్లూరి పాపారావు, పొదిల శ్రీనివాస్, ధర్మారావు, కొమారి కృష్ణ, వీర్ల మల్లేష్ బొడ్డు కేశవరావు వీర్ల దుర్గాప్రసాద్ , గద్దం రాజేందర్ గోపి, భాగం రామ్మోహనరావు, బండి రమేష్, చిన్న కృష్ణ, ఊకే నాగేశ్వర్ రావు, బాలు, సురేష్, పోటు వెంకటేశ్వర్ రావు, జాన్ విక్టర్, తోట శ్రీను సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి మీడియా పాయింట్ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా జక్కుల విజయ్ కుమార్**

**-ప్రధాన కార్యదర్శిగా సింగారపు బాబు**



వర్ధన్నపేట ఆర్ సి :
సెప్టెంబర్ 15 (తెలంగాణ వాణి)
హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో హసన్ పర్తి మండల మీడియా పాయింట్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మీడియా పాయింట్ అధ్యక్షునిగా జక్కుల విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా గౌరవ అధ్యక్షుడు గా ఎస్.డి అమ్మద్, ప్రధాన కార్యదర్శిగా సింగారపు బాబు, కోశాధికారిగా దాడి చిరంజీవి యాదవ్ ను,ఉపాధ్యక్షులుగా పోగుల రాజకుమార్, కార్యదర్శి గా రామంచ మధుకర్,సలహాదారులుగా దండుగుడం రాజకుమార్, వేల్పుల ఓదెలు, లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందేల కిషోర్, దండుగుడం రాజ్ కుమార్, వేల్పుల ఓదెలు,డి. చిరంజీవి, సింగారపు బాబు, ఆర్. మధుకర్, సందెల రాజు, బి రాజు, జె అభిషేక్, కే శ్రీకాంత్, వై కుమారస్వామి, ఆర్ దుర్గాప్రసాద్,చిర్ర సుమన్,రాజారపు బిక్షపతి, జి శ్రీనివాస్ దేవ్, పోగుల రాజకుమార్, జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# వివాహ సాంప్రదాయాల పవిత్రతపై దాడి చేస్తున్న ఫోటో షూట్ లు ?

మానవ జాతి మనుగడ లో,పురోగ తిలో స్త్రీ,పురుషుల సంగమం అనివార్యమైన ప్రక్రియ యైతే అందుకు ఊపిరులూదుతున్న వివాహ వ్యవస్థ పాత్ర వెలకట్టలే నిదే.మన దేశ సాంప్రదాయ సామాజిక వ్యవస్థ కు బలమైన పునాదిగా కొనసాగుతున్న వివాహ వ్యవస్థ మొత్తం ప్రపంచానికే ఆదర్శంగా భావించక తప్పదు.వేద కాలం నుండి వర్తమానం వరకు మానవ నాగరికత మనుగడకు మూలాధారంగా కొనసాగుతున్న వివాహ బంధం ఇరువురి మనుగడ కు అవసరమైనప్పటికీ ఈ సంబంధం సృష్టికోసం,దాన్ని శాశ్వతం చేసుకోవడం కోసం, అడుగడుగునా స్త్రీ అణగిమణగి వుండాల్సి రావడమే కాదు,

ఆమెతో పాటు ఆమె కుటుంబం కూడ సామాజిక చిన్న చూపుకు ఆర్థిక దోపిడికి గురి కావాల్సి వస్తున్న వైనం శోచనీయమే.నాటి నుండీ నేటి వరకూ వివిధ వైవాహిక సంబంధిత సాంప్రదాయాల నెపంతో వరుడి కోణంలో ఆలోచించినప్పుడు ఒక్క ఐడియా జీవితాన్నే మార్చేస్తుందన్నట్లు,ఓ వివాహం అతని మరియు అతని కుటుంబానికి సంబంధించిన సకల ఆర్థిక సమస్యల పరిష్కారానికి మార్గంగా మారుతోందనిపిస్తోంది.భారత దేశంలో వివాహ వ్యవస్థ మూలాల లోకి వెళ్ళి పరిశీలించిన పుడు వివాహ సందర్భంగా వధువు తల్లిదండ్రులు తమ కూతుళ్ల మంచి కోరుతూ స్వచ్ఛం దంగా తమ ఆర్థిక శక్తి అనుమతిం చిన మేరకు కానుకలు ఇవ్వడం ఓ సాంప్రదాయంగా కొనసాగుతూ వస్తుంది.ఈ సాంప్రదాయమే ఆచరణలో ఓ భ్రష్టాచారంగా రూపుదాల్చి వధువు కుటుంబ ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండ వరుడితో పాటు,ఆయన కుటుంబం తాలూకు గొంతెమ్మ కోరికలను తీర్చుకునే పైలట్ ప్రాజెక్ట్ గా మారి అత్తారింటి లో వధువు పై వరకట్న వేధింపుల కు,గృహహింసకూ దారి తీస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. వరకట్నం ఓ సామాజిక దురాచారం గా మారిన క్రమంలో ప్రభుత్వం అనివార్యంగా దానిని కూకటి వేళ్ళతో పెకిలించడానికి 1960 వ సంవత్సరంలోనే వరకట్న నిషేధ చట్టాన్ని జారీ చేసింది.ఈ చట్టం ప్రకారం వరకట్నం ఓ సామాజిక నేరమే.అది తీసుకునే వారు చట్ట రీత్యా నేరస్తులూ,శిక్షార్హులు కూడా నని చెప్పక తప్పదు.ఈ సాంప్రదా యమే వరకట్న పిశాచిగా రూపాంత రం చెంది ఈ దేశ జనాభాలో సగభాగంగా వున్న మహిళల పై పెచ్చుమీరుతున్న అమానవీయ హింసకు సింహ భాగం తానే కారణంగా మారుతున్న వైనాన్ని ఏ ఏటికాయేడు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలు తేల్చి చెప్తున్నాయి.ఇంత జరిగినా స్వతంత్ర భారత దేశంలో జారీ చేయబడిన అన్ని చట్టాల లోకెల్లా ఆచరణలో అమలుకు నోచుకోని అగ్రగామి చట్టంగా వరకట్న నిషేధ చట్టం అపకీర్తిని మూటగట్టుకొంటు న్న వైనం దురదృష్టకరం.

**పెళ్లిళ్ళ తంతులో కొత్త పోకడలు!**

ఒకప్పుడు వివాహ మహోత్సవ ఆహ్వాన శు భ పత్రికలతో సాదర ఆహ్వానాన్ని అందుకోవడం ద్వార ప్రారంభమయ్యే వివాహ వేడుకలు పూలు,పండ్లు వరపూజతో మొదలై లగ్నం,నాగవెళ్ళి ల రూపం లో ఓ వారం రోజుల కు తగ్గకుండా వారి వారి ఆర్థిక శక్తి కొలది వధూవరుల కుటుంబాలు వారి బంధువులూ,ల

హితులూ,స్నేహితులతో ఆనం దంగా జరుపుకోబడేవి.వివాహ వేడుక లో భాగంగా వరుడు వధువు మెడలో వేసే మూడు ముళ్ళూ,ఆమెతో కలిసి నడిచే ఏడడుగులూ వారి మధ్య ఏడేడు జన్మల బంధాన్ని సృష్టించే శక్తిని కలిగి వుంటాయనే నమ్మకంతో వధూవరుల కు సంబంధించిన కుటుంబాలు మతాల కతీతంగా వివాహ సంబంధిత ముహూర్తా లను సెకన్లతో సహా త్రికరణశుద్ధి గా పాటించేవారు.సదరు ముహూర్త బలమో లేదా దాని మూలంగా ఆ జంటకు ఏర్పడిన అచంచల విశ్వాసమో కారణమేదైనా వారి వివాహానంతర జీవితం నిండు నూరేండ్ల పాటు ఆనందంగా కొనసాగేది.ఈ క్రమంలో పచ్చని పందిరితో పాటు షడ్రసోపేతమైన తిను బండారాలను తయారు చేయడం లో కుటుంబ సభ్యులూ,

బంధువులంతా మమేకమై పనిచేస్తూ అతిథులకు రుచికరమైన విందు భోజనాలతో పాటు సకల మర్యాదలు చేసేవారు.వీటితో పాటు అత్తింటి వారి అతిథి సత్కారాలే పెళ్ళి తాలూకు చిరస్మరణీయమైన జ్ఞాపకాలుగా చిరస్థాయిగా వధూవరుల,వారి కుటుంబాల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేవి.మానవ సంబంధాల సామాజిక అల్లిక తో ప్రతి పెళ్ళి తో ఏర్పడే కొత్త కుటుంబం ఆనంద కరమైన జీవితాన్ని అనుభవించ గలిగేది.కాని నేడు ఆ వివాహ వేడుకలో తొలి ఘట్టమైన అత్యంత ఆకర్షణీయమైన వివాహ మహోత్స వ ఆహ్వాన శుభ పత్రికలు మెల మెల్లగా కనుమరుగౌతున్నాయి. వాట్సాప్ మెసేజ్ ల రూపం లో,డిజిటల్ వీడియోల రూపంలో వివాహ ముహూర్త విషయాన్ని ఆహూతులు అతిథులకు సెల్ ఫోన్ల ద్వార చేరవేస్తున్నారు.

బంధు మిత్రుల ఇండ్ల కు వెళ్లి సాంప్రదాయ బద్ధంగా వారిని వివాహానికి ఆహ్వానించడం చాలా వరకు తగ్గిందని చెప్పక తప్పదు.మానవ సంబంధాలు మాయమైపోతున్నాయి.

పచ్చని పందిరి,కుటుంబ సభ్యులు,బంధు మిత్రుల ఆత్మీయ సమ్మేళనం తో రుచికరమైన విందు భోజనాల తయారీ తో పాటు కనీసం ఓ వారం రోజుల కు తగ్గకుండా లగ్నం,నాగవెళ్ళి ల సందడి తెర మరుగైపోతోంది.నేటి ఆధునిక ప్రపంచం లో పెళ్ళి పేరుతో ఇరువురు వ్యక్తుల మధ్యే కాదు,రెండు కుటుంబాల మధ్య ఓ శాశ్వత సంబంధాన్ని సృష్టించబోయే వేడుక స్వభావమే మారుతోందనిపిస్తోంది.ఈనాటి స్పీడ్ యుగంలో వివాహ వేడుక కేవలం ఒక్క రోజే కొన్ని గంటల్లోనే ఏదో ఒక ఫంక్షన్ హాల్లో లేదా ఓ కన్వెన్షన్ సెంటర్లో కేటరింగ్ సదుపాయంతో ఇన్ స్టంట్ భోజనాల తో అతిథులను సంతృప్తి పరిచి సాగనంపే స్థాయికి చేరుకున్నదని చెప్పకతప్పదు.దీనికి మెరుగులు దిద్దడానికి ఈవెంట్ మేనేజ్ మెంట్ గానా బజానా తోడై అతిథులను మైమరిపిస్తోంది.అన్ని ఖర్చులు తడిసి మోపెడై రెండు కుటుంబాల పై పెను భారాన్ని మోపుతున్న వైనం గమనార్హం.తులనాత్మకంగా పరిశీలించినప్పుడు వరకట్నం పెళ్ళి ఖర్చుల తో సహా అధిక భారాన్ని మోయాల్సివస్తున్నది మాత్రం నిస్సందేహంగా వధువు కుటుంబాల దే నని చెప్పక తప్పదు.తొలి నాళ్ళ లో ఫోటో గ్రఫీ వచ్చిన తర్వాత మొత్తం పెళ్ళి తంతును బ్లాక్ అండ్ వైట్ ఫోటోల రూపం లో బంధించి ఆల్బమ్ లుగా కూర్చి జీవిత కాల పర్యంతం వివాహ వేడుక మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ సంతోషపడేవారు.ఆ తర్వాత కలర్ ఫోటోలు,

వీడియోల ప్రవేశంతో వివాహ వేడుకల్లో వాటి ప్రాధాన్యత పెరిగిందని చెప్పక తప్పదు.ఈ నేపథ్యం లో ఈ రోజు వివాహ వేడుక కార్యక్రమం తాలూకు ఫోటోగ్రఫీ మూడు రకాలుగా వర్గీకరించ బడింది. మొదటిది ప్రి వెడ్డింగ్ ఫోటో షూట్,రెండవది మ్యారేజ్ ఫోటో షూట్ కాగా ఈ మధ్య కాలం లో పోస్ట్ వెడ్డింగ్ ఫోటో షూట్ రూపం లో మూడో రకం ఫోటో షూట్ కూడ పురుడు పోసుకుంటుంది.

వివాహ వేడుక లో సాంప్రదాయాల ప్రాధాన్యత తెర మరుగౌతోందా !?సాంప్రదాయాలు,ఆచారాలను గౌరవిస్తూ అందమైన భవిష్యత్ వైవాహిక జీవితాన్నికల గంటూ వివాహ వేడుక తాలూకు తంతు నంతా త్రికరణ శుద్ధి గా పాటించే కుటుంబాలు కనుమరుగవుతున్నాయి.మెహిందీ లేదా సంగీత్ పేరేదైనా పెళ్ళికి ముందు జరిగే ఓ అద్భుతమైన కల్చరల్ ఫెస్టివల్.కాబోయే వధూవరుల తో పాటు వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులంతా మిరుమిట్లు గొలిపే వెలుగుల్లో చెవులు చిల్లులు పడే సంగీత వాయిద్యాల సవ్వడులతో ఉవ్వెత్తున ఎగసిపడే సముద్ర కెరటాల్లా మారి తమను తాము మరిచిపోవడమే కాకుండ వివాహం కన్నా ముందు జరిగే అత్యంత ముఖ్యమైన సాంప్రదాయపు మూలాలను మైమరచి గంతులేసే ఓ ఆధునిక డాన్స్ ప్రక్రియ. ఈ ఈవెంట్ నిర్వహణ కోసం భారీ సెట్టింగ్ ల ఏర్పాటు తో పాటు సదరు ఈవెంట్ ను రికార్డు చేయడానికి వేలూ,లక్షల రూపాయల వ్యయం తో అత్యంత ఆధునిక కెమెరాల తో ఫోటో గ్రాపర్లూ,వీడియో గ్రాపర్లూ పోటీ పడుతారు. నిజానికి వివాహ వేడుక ను ఆచారాలూ,సాంప్రదాయాలకు అనుగుణంగా చేసే వెసులు బాటు ను కలిగించడం లేదంటూ ఇటీవల ఓ పూజారి రోదన తో కూడిన వీడియో సోషల్ మీడియా లో వైరలౌన వైనాన్ని బట్టి పెళ్ళి తంతును ఓ మొక్కుబడి గా పాటిస్తూ ముందుకు సాగుతున్నారనిపిస్తోంది.ఈ క్రమంలో వివాహం ఆచరణ లో ఓ రొటీన్ ఎంటర్ టైన్ మెంట్ ఈవెంట్ గా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.సంగీత విభావరి తో కూడిన సదరు ఈవెంట్ నిర్వహణ కోసం ఈవెంట్ నిర్వాహకులకు లక్షల రూపాయలను చెల్లించక తప్పక పోవడం కొసమెరుపు.ఇక ఆర్థికం గా బాగా ఉన్న వాళ్ళూ, సెలబ్రిటీ లు, సినిమా వాళ్ళ విషయానికి వచ్చినప్పుడు ఆధునిక ప్రపంచంలో పెళ్ళి కయ్యే ఖర్చు కోట్ల రూపాయల ను మించిపోతున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.ఇటీవలే విడాకులైన ఓ సినీ సెలబ్రిటీ జంట వివాహ ఖర్చు ఏభై కోట్ల రూపాయల కు మించి జరిగిందనే వాస్తవం బహిరంగ రహస్యమే.

**ప్రి వెడ్డింగ్ ఫోటో షూట్ ఉద్దేశ మేమిటి?**

గతం లో సమీప బంధు మిత్రుల ద్వార లేదా మన కుటుంబం తో ఎంతో సన్నిహిత సంబంధాలు కలిగిన పెళ్ళిళ్ళ పేరయ్య ల ద్వార పెండ్లి సంబంధాలు కుదిరేవి.అంటే పరోక్షంగా ఎంతో కొంత పరిచయమున్న కుటుంబాల మధ్యే పెళ్ళి సంబంధాలు కుదిరే సాంప్రదాయ మున్న నేపథ్యం లో కాబోయే వధూవరులు కలివిడి గానే ఉండే వారు.నేటి వివాహ వ్యవస్థ లో 99% పెళ్ళిళ్ళు మ్యారేజ్ బ్యూరో లు,షాదీ డాట్ కామ్ ల ద్వారానే కుదురుతున్న నేపథ్యంలో ఏ మాత్రం కుటుంబ పరిచయం లేకుండ సుదూర ప్రాంతాల లో నివసిస్తున్న యువతీ యువకులే భార్యాభర్తలుగా మారబోతున్న నేపథ్యం లో వారి



మధ్య బెరుకుని తొలగించి వివాహ వేడుక కు ముందే ఒకరి కొకరిని దగ్గర చేసే ఉద్దేశంతో వివాహానికి ఓ పది రోజుల ముందే ఈ ప్రి వెడ్డింగ్ ఫోటో షూట్ కార్యక్రమాన్ని నిర్వహించడం నేటి సాంప్రదాయంగా మారిందనే వాదన వున్నప్పటికీ అంతకన్నా ముందు డేటింగ్ చేసినవారికిదెలా వర్తిస్తుందో బోధపడడంలేదు.నిజానికి తొలి దశ లో సినిమా వాళ్లూ,సెలబ్రటీలు,సంపన్న వర్గాల కు చెందిన కుటుంబాల మధ్యే ఇది ప్రారంభమైంది. కోట్ల రూపాయలున్న ధనవంతులు దేశం లోనే కాదు ప్రపంచం లోని అత్యంత ఆకర్షణీయమైన లొకేషన్లలో ప్రి వెడ్డింగ్ ఫోటో షూట్ కు వెళ్లడం పట్ల ఎవరికీ అభ్యంతరం లేదు.కాని ప్రదర్శన ప్రభావంతో ఈ సాంప్రదాయం నేడు మధ్య తరగతి,దిగువ మధ్య తరగతుల కు చెందిన కుటుంబాలకు చేరువై వారికి ఆర్థిక వనరుల వెసులు బాటు లేకున్నా తమ పిల్లల ఒత్తిళ్ల తోనో లేదా సమాజంలో గొప్పల కోసమో ఈ సంస్కృతిని గౌరవిస్తూ ఫోటోషూట్ కు అనివార్యంగా వెళ్ళేలా చేయడమే ప్రమాదకరంగా మారుతోంది.

**ఫోటో షూట్ తో ఒరిగేదేమిటి?**

ప్రి వెడ్డింగ్ షూట్ లో ప్రధానంగా వధూవరులు గా మారబోయే యువతీ యువకులు వారి వారి అభిరుచులకు అనుగుణంగా వారికి ఇష్టమైన లొకేషన్లలో ఫోటోలకు,వీడియోల కు ఫోజులిస్తూ ఓ ఊహాజనిత సినిమాలో హీరో,హీరోయిన్లుగా మారి పోతారు.మెజారిటీ సందర్భాల్లో వధువు తల్లిదండ్రులే ఈ ఫోటో మరియు వీడియోగ్రఫీ కి నిర్మాతలు గా మారి బడ్జెట్ ని సమకూర్చాల్సి వస్తుంది.వివాహ సంబంధిత పెట్టుబోతలు,వరకట్న సమర్పణ కన్నా ముందే వధువుల కుటుంబాల పై కనీసం ఓ లక్షా రెండు లక్షల రూపాయల వ్యయాన్ని మోపుతోంది.దీనికి అదనంగా మధ్య తరగతి,దిగువ మధ్య తరగతి కుటుంబాల కు చెందిన యువతీ యువకుల కు వారికి అందనంత దూరం లో ఉన్న లగ్జరీ లైఫ్ రుచి చూపిస్తుంది.ఫలితం గా కష్టపడే స్వభావానికి దూరమై సుందర స్వప్నం లాంటి

ఈ ప్రి వెడ్డింగ్ ఫోటో లూ,వీడియోలు నిజం కానప్పుడు వాటిని నిజం చేసుకోవడం కోసం వధువు,ఆమె తల్లిదండ్రుల పై వేధింపులు ప్రారంభమయ్యే అవకాశాలు లేక పోలేదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది.ఐనప్పటికీ తమ కలలు నిజం కాక పోతే నేరస్తులుగా మారి రాత్రికి రాత్రే ఏదో తప్పుడు పనితో డబ్బులు సంపాదించుకుని లగ్జరీ గా లైఫ్ ని గడపడానికి ప్రయత్నం చేసే ప్రమాదముందనే మనోవిజ్ఞానవేత్తల అభిప్రాయాన్ని కొట్టి పారేయడానికి వీల్లేదు.

**వెకిలి తనాన్ని పెంచి పోషిస్తున్న ఫోటోషూట్!**

సోషల్ మీడియా లో వైరలౌతున్న వివిధ ప్రి వెడ్డింగ్ ఫోటో షూట్ ల వివరాల లోతుల్లోకెళ్ళినప్పుడు అందులో పాలుపంచుకుంటున్న యువతీ, యువకుల విపరీత ప్రవర్తన విస్తుగొలుపుతోంది.దుర్గంధ భూయిష్టమైన మురికి కాలువల్లో ముద్దులాడుతూ ఒక జంట ,సమాధుల మధ్య అప్పుడే తవ్విన బొందలో పడుకొని చిద్విలాసం గా ఫోజులిస్తూ మరొక జంట,పాములూ ,మొసళ్ళతో పరాచికాలాడే బిల్డప్ తో మరో జంట,ఒకరు సిగరెట్టు పొగ పీల్చి మరొకరి నోట్లోకి పంపిస్తూ మైమరచే ఇంకో జంట,అశ్లీలం సైతం సిగ్గు పడే హావ భావాలతో బహిరంగ ప్రదర్శన చేసే మరో జంట బయట పత్రిక లూ, ప్రసార సాధనాల లోకి వచ్చినవి ఈ కొన్నైతే, అలా రాకుండ ప్రి వెడ్డింగ్ ఫోటో షూట్ పేరుతో ఎన్ని అసహ్యమైన,అభ్యంతరకరమైన సంఘటన లు చోటు చేసుకుంటున్నాయో ఊహిస్తేనే ఒళ్ళు గగుర్పొడుస్తోంది.ఈ నేపథ్యం లో రాబోయే కాలం లో అవి కూడా సోషల్ మీడియా ద్వార వైరలైతే ఆధునిక నాగరికత పేరుతో కొనసాగుతున్న ఈ అనాగరిక చర్యల ద్వార నాగరిక సమాజానికి జరగబోయే నష్టాన్ని అంచనా వేయడం కూడ కష్టమనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు.

వెనుకటికో సినీ కవి అన్నట్లు ఆర్థికం గా అన్నీ వున్న వాడి ఇంట్లో చావు కూడ పెళ్ళి లాగా జరుపుకోవడం లో ఎవరికీ అభ్యంతరం లేదు.కాని రెక్కాడితే గాని డొక్కాడని దిగువ మధ్య తరగతి కుటుంబాల తో పాటు,అల్పాదాయ వర్గాలు దిన దిన దిన గండం నూరేండ్ల ఆయుష్షు గా బతికే వారు ప్రి వెడ్డింగ్ ఫోటో షూట్ భ్రమలో పని సంస్కృతి కి దూరమైతే పెళ్ళి తర్వాత వాస్తవిక జీవితం నల్లేరు పై నడక లాగా సాగక పోవచ్చు.

ఈ యధార్థాన్ని జీర్ణించుకోవడం కష్టమే.

ఐతే వర్తమాన సమాజం లో ఫోటోగ్రఫీ పై ఆధార పడి జీవనాన్ని కొనసాగిస్తున్న వ్యక్తుల కు ఈ కార్య క్రమము ఉపాధిని కల్పిస్తుందనడం లో ఎలాంటి సందేహం లేక పోయినప్పటికీ మెజారిటీ ప్రజల ను వాస్తవిక ప్రపంచం నుండి కన్ను తెరిస్తే కరిగి పోయే కలల లాంటి భ్రమలతో కూడిన అవాస్తవిక ప్రపంచంలోకి తీసుకెల్తుందని చెప్పక తప్పదు.అందుకే నేటి సమాజంలో ప్రతి తల్లిదండ్రి మెజారిటీ వయస్సు వచ్చిన తమ పిల్లల ను వైవాహిక జీవితం వైపు తరలించే క్రమం లో తమ శక్తియుక్తులను సద్వినియోగం చేసుకుంటూ తిరుగులేని ఉత్పత్తి శక్తులుగా మారి నూతనంగా ఏర్పడబోయే తమ కుటుంబాల తో పాటు తమ కన్న వాళ్ళను సైతం కంటికి రెప్ప లా కాపాడుకుంటూ ,తమ కుటుంబాల కు ఆర్థికంగా వెన్ను దన్ను గా మారే విధంగా తీర్చిదిద్దాలి.అంతేకాని పరాన్న జీవులుగా మారి భోగలాలసతతో కూడిన జీవితాన్ని అనుభవించడానికి ఉత్ప్రేరకాలుగా మారుతున్న ప్రి వెడ్డింగ్ ఫోటో షూట్ లాంటి పనికిమాలిన సాంప్రదాయాల్ని పెంచి పోషించరాదు.అన్నీ వున్న వారు ఆకాశంలో ఫోటో షూట్ చేసుకోవడం పట్ల ఎవ్వరికీ అభ్యంతరం లేదు.కాని దిగువ మధ్య తరగతి,అల్పాదాయ వర్గాలు ఎడారి లో ఎండ మావి లాంటి ఇలాంటి సాంప్రదాయాలకు దూరంగా వుండడమే మంచిది.లేని పక్షంలో వాటి కుటుంబాలు వరకట్న భారంతో పాటు అదనంగా ఇలాంటి అనుత్పాదక ఖర్చుల భారం తో సతమతమౌతూ ఊహాజనిత మైన మాయాలోకం లోకి నెట్టివేయబడి తమ దైనందిన జీవనాన్ని సాఫీగా కొనసాగించడానికి అవసరమైన ఆర్థిక వనరుల ను సంపాదించుకోవడానికి కనీస ప్రయత్నం చేయకుండ తమను తాము కథానాయకులు,నాయికలుగా భావిస్తూ కాలం వెల్లబుచ్చే ప్రమాదం లేక పోలేదు.

పోస్ట్ వెడ్డింగ్ ఫోటో షూట్ కూడ ఈ మధ్య కాలం లో ఊపందుకుంటోంది!

నూతన వధూవరులు,వారి కుటుంబాలే కాదు వారి దగ్గర బంధువులూ వివాహ వేడుకల్లో తడిసి ముద్దయిన తర్వాత ఆ మధుర జ్ఞాపకాల ఒడిలో ఓలలాడుతూ నూతన దంపతులు హాయిగా,ఆనందంగా హనీమూన్ ట్రిప్ కి వెళ్ళే ముందు వారు పరస్పరం ఒకరికొకరు పరిచయమైనప్పటి నుండి వివాహం జరిగేంత వరకు వారు పొందిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వాటిని షోకేస్ చేసుకునే క్రమం లో పోస్ట్ వెడ్డింగ్ ఫోటో షూట్ పేరు తో ఈ కార్య క్రమానికి శ్రీకారం చుడుతుండడం గమనార్హం.పెళ్ళిలో సాంప్రదాయ డ్రెస్ లకూ,ఫిక్సెడ్ లొకేషన్ కూ ,ట్రెడిషనల్ ఫోటో గ్రఫీ కి భిన్నంగా ప్రకృతి ఒడిలో భిన్నమైన లొకేషన్ లలో ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్ల తో రకరకాల కాస్ట్యూమ్ లతో కలిసిన మనసులతో ఎలాంటి బెరుకు లేకుండ తమ మనస్సుకు నచ్చిన ఫోజులతో ఫోటోలు,వీడియోలు తీయించుకొని జీవిత కాలం పాటు గుర్తుంచుకునే విధం గా ఆల్బమ్ లను తయారుచేసుకోవడానికి ఈ ఫోటో షూట్ దోహదం చేస్తుందనడం లో ఎలాంటి సందేహం ఉండనక్కర లేదు.కాకపోతే వివాహ మహోత్సవ వేడుక బడ్జెట్ పై ఈ ఫోటో షూట్ అదనపు భారాన్ని మోపుతున్న వైనాన్ని గమనించినప్పుడు ఆర్థికం గా వున్న వాళ్ళ కే ఇబ్బంది లేక పోవచ్చు.కాని పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ప్రదర్శన ప్రభావం తో మధ్య తరగతి,దిగువ మధ్య తరగతుల కు చెందిన కుటుంబాలు సామాజిక ఒత్తిడి తో ఈ ఫోటో షూట్ ని అనివార్యంగా ఆదరించాల్సి రావడం సదరు కుటుంబాల కు పెనుభారం గా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.

హానీమూన్ కల్చర్ కి తెరదీస్తున్న నేటి తరం!?

గతం లో వివాహమైన తర్వాత నూతన దంపతుల కు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ లో సైతం వారి ఆంతరంగికతకు ఎలాంటి అవరోధాలు కలగకుండా అరమరికలూ లేని దాంపత్య జీవనాన్ని కొనసాగించడానికి అనువైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేవారు.దానికి తోడు వారి నూతన దాంపత్య జీవనం ఫలప్రదం కావడానికి అవసరమైన చిట్కాలను తల్లిదండ్రులే కాదు సంసార జీవనం లో తలపండిన అమ్మమ్మ లూ,నానమ్మ లూ తాతయ్య లూ అందించే వారు.వారి కనుసన్నల్లో నే నూతన వధూవరుల సంసార జీవనం ఎంతో ఆనందం గా కొనసాగేది.కాని నేడు కాలం మారింది.

వివాహానంతరం నూతన దంపతులు కుటుంబాల కు అనంత దూరం లో వీలైతే దేశం లోని అరకు,ఊటీ,కొడైకెనాల్, గోవా, జైసల్మేర్ లాంటి ప్రదేశాలకే కాదు ఇంకా వారి ఆర్థిక పరిస్థితులు అనుమతిస్తే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విహార కేంద్రాల తో విలసిల్లుతున్న మాల్దీవులు,సియాచెల్,సింగపూర్,

పారిస్,థాయిలాండ్ లాంటి హనీమూన్ సెలబ్రేషన్ కోసం అనువైన దేశాల లో ఏకాంతం లో విహరించడానికి రెక్కలు కట్టుకుని ఎగిరి పోతున్నారు.ఆకర్షణీయమైన ప్యాకేజి లతో అనేక టూరిస్టు సంస్థలు ముందుకొస్తున్నాయి.

లక్షల రూపాయల ఖర్చుల తో తమకు అత్యంత ఇష్టమైన ప్రదేశాల్లో నూతన దాంపత్య జీవనాన్ని ప్రారంభించిన వారిలో నూ ఆశించిన సంతృప్తి నీ, ఆనందాన్ని పొందలేక నిరాశానిస్పృహలతో జీవితాలను కొనసాగిస్తున్న వారూ వుంటున్నారు.ప్రపంచం లోనే అత్యంత అద్భుతమైన ప్రదేశం లో ఎవ్వరూ చెదర గొట్టలేని ఏకాంతం లో నూతన దాంపత్య జీవనాన్ని ప్రారంభించినా పరస్పర విశ్వాసం తో నిండు నూరేండ్ల వైవాహిక జీవితాన్ని అనుభవించలేక ఆరు నెలలు తిరగక ముందే విడాకులకై న్యాయ పోరాటం చేస్తున్న వాళ్ళూ వుండడం అత్యంత దురదృష్ట కరం గా చెప్పక తప్పదు.

**ఏం జరగాల్సివుంది?**

ప్రపంచం లోనే అత్యంత ప్రాచీన నాగరికతగా గుర్తించబడిన ఈజిప్ట్ లోని మొసపుటేమియా నాగరికత తర్వాత అంతే ప్రాచీన నాగరికత గా పేరుగాంచిన హరప్పా,మొహంజోదారో మరియు సింధు నాగరికతలే పునాదులుగా..లనాదిగా ప్రపంచం లోనే అత్యంత సుస్థిరమైన,ఎంతో పవిత్రమైన వివాహ వ్యవస్థగా భారతీయ వివాహ వ్యవస్థ పేరుగాంచిన వైనం గర్వకారణం.అందుకే ఈ నాడు ప్రపంచ దేశాలన్నీ భారతీయ వివాహాల వైపు ఆకర్షితులౌతున్నాయని అంగీకరించక తప్పదు.ఈ నేపథ్యం లో ప్రాచ్య,పాశ్చాత్య నాగరికత ల ముసుగులో భారతీయ వివాహ వేడుక తాలూకు ఆచారాలను,సాంప్రదాయాల ను నిర్లక్ష్యం చేస్తున్న వైనాన్ని త్రికరణ శుద్ధి గా విడనాడాల్సిందే.ఆధుని కత పేరుతో తరతరాలుగా బలమైన భార్యాభర్తల బంధానికి శాశ్వత చిరునామాగా కొనసాగుతూ వస్తున్న మన వివాహ వేడుక తాలూకు ప్రతి కట్టుబాటునూ త్రికరణ శుద్ధిగా పాటిస్తూ ముందుకు సాగాల్సిందే.వాట్సాప్ సందేశాలూ,డిజిటల్ ఆహ్వాన పత్రికలు వద్దని కానే కాదు. మానవ సంబంధాలను బలహీన పరచకూడదనే ఆవేదన ను అర్థం చేసుకోవాలి.మెహిందీ,సంగీత్ ప్రి వెడ్డింగ్, వెడ్డింగ్ మరియు పోస్ట్ వెడ్డింగ్ ఫోటో షూట్ లు,వీడియో లు అసలే వద్దని చెప్పే హక్కు ఎవరి కీ లేదు.తమకు ఎంతో ఇష్టమైన ప్రదేశాల్లో హనీమూన్ తో నూతన దంపతులు తమ దాంపత్యానికి చిగురులు తొడుగుతామంటే కాదు కూడదనే వాదన కూడ ఎవ్వరూ చేయడం లేదు.కాక పోతే వేల సంవత్సరా లుగా భిన్న కుటుంబాలకు చెందిన స్త్రీ పురుషులను భార్యాభర్తలుగా మార్చి,వివాహం తాలూకు ఆచారాలూ,సాంప్రదా యాలతో మాత్రమే కాదు,అద్భుత మైన సామాజిక కట్టుబాట్లతో వారికి నిండు నూరేండ్ల వైవాహిక జీవితాన్ని కానుకగా అందిస్తున్న భారతీయ వివాహ వ్యవస్థ మూలాల ను గౌరవిస్తూ,వాటికి ఆధునిక సాంకేతిక తను జతచేస్తూ ప్రపంచ వేదిక పై భారతీయ వివాహ వ్యవస్థ ఔన్నత్యాన్ని వెలుగులీనేలా చేయాలనే మన సమాజం కలగంటోంది.ఈ దేశ ప్రజలు రాబేయే కాలంలో ఆ సమాజపు కలను ఏ మేరకు నెరవేరుస్తారో కాలమే తేల్చి చెప్పాలి.



**డాక్టర్ నీలం సంపత్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్స్ పాల్ మరియు సామాజిక కార్యకర్త సెల్ 9866767471**



## బయటికి వెళ్లినప్పుడు అతిగా తింటున్నారా..

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దీని తర్వాత పండుగల పరంపర ప్రారంభమవుతుంది. పండుగ వచ్చిందంటే చాలు స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటారు. వీటితో పాటు పండుగల సమయంలో ప్రతి ఇంటి బల్లమీద రుచికరమైన వంటకాలు ఉంటాయి. వీటిని చూసిన తర్వాత తినకుండా అస్సలు ఉండలేరు. కొంతమంది తమ శక్తి మేరకు ప్రయత్నించినా రుచికరమైన వంటకాలు తినకుండా ఉండలేకపోతుంటారు. కొందరు తమ మనసు చెప్పిన మాట విని అతిగా తినేసి జీర్ణక్రియ పై భారాన్ని వేసేస్తారు. అందుకే పండుగల సమయంలో అతిగా తినడం మానుకోవాలని చెబుతున్నారు నిపుణులు. ఎందుకంటే అతిగా తినడం వల్ల తరచుగా అజీర్ణం, యాసిడ్ రిఫ్లక్స్, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు. దీని వల్ల బరువు కూడా పెరగవచ్చు. కాబట్టి అతిగా తినడం నివారించాలంటున్నారు. అందుకే ఈ చిట్కాలను పాటించి ఆరోగ్యకరమైన, సంతోషకరమైన పండుగను ఆనందించండి. ఇంటి నుండి బయలుదేరే ముందు ఆరోగ్యకరమైన ఆహారాన్ని లేదా ఆరోగ్యకరమైన స్నాక్స్ తినాలి. తద్వారా మీ కడుపు నిండుగా ఉంటుంది. అలాంటప్పుడు బయటి తిండి తినకు అని మనసుకు నచ్చచెప్పవచ్చు. మధుమేహం వంటి అనారోగ్యం ఉన్నవారికి ఇది చాలా ముఖ్యమైన చిట్కాగా చెప్పవచ్చు. మనం ఎవరింటికైనా వెళితే వాళ్లు తినమన్నప్పుడు బలవంతంగా భోజనం చేస్తారు. కానీ మీకు తినాలని అనిపించకపోతే లేదా ఆహారం మీ ఆరోగ్యానికి మంచిది కాదని భావిస్తే దానిని తినడం మానుకోండి. అవతలి వ్యక్తిని తిరస్కరించడం నేర్చుకోండి. ఎందుకంటే మీ ఆరోగ్యం కంటే ఏది ముఖ్యమైనది కాదు. మనం ఆహారాన్ని తక్కువగా తినాలంటే ముందు నెమ్మదిగా తినడం నేర్చుకోండి. అలాగే ప్లేట్‌లో ఎక్కువ ఆహారానికి బదులుగా కొద్దిగా పెట్టుకుని నెమ్మదిగా తినండి. ప్రతి ముద్దను ఆస్వాదించండి. ఇలా చేయడం వల్ల మీ కడుపు నిండిపోతుంది. అలా చేయడం వలన ఎక్కువ తినడానికి అవకాశం ఉండదు.

## నిద్రలో మాట్లాడే అలవాటు ఉందా?



సాధారణంగా నిద్రలో మాట్లాడటం చూస్తూనే ఉంటాం. స్త్రీ, పురుషులనే సంబంధం లేకుండా పిల్లలు, పెద్దలు కూడా మాట్లాడుతారు. ముఖ్యంగా మూడు నుంచి పదేళ్ల పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుండగా... యుక్త వయసులోనూ కనిపిస్తుంది. దీన్ని ంశీఎఅఱశ్రీశీనబఎ అని కూడా పిలుస్తుండగా... పారాసోమ్నియాగా వర్గీకరించబడింది. దీనివల్ల ఎలాంటి ప్రమాదం లేదు.. వైద్య పరిస్థితిగా కూడా పరిగణించబడదు. నిద్రలో మాట్లాడటం అనేది ఒక జన్యుపరమైన భాగాన్ని కలిగి ఉండవచ్చు. బహుళ తరాలను ప్రభావితం చేయవచ్చు. నిద్రలో మాట్లాడటానికి ఖచ్చితమైన కారణం తెలియనప్పటికీ.. ఇది నిద్రలో ఏ దశలోనైనా సంభవించవచ్చు. కలలు కనడంతో సంబంధం కలిగి ఉండవచ్చు, ఉండకపోవచ్చు. భావోద్వేగ ఒత్తిడి, కొన్ని మందులు, జ్వరం, మానసిక ఆరోగ్య రుగ్మతలు, ఆల్కహాల్, డ్రగ్స్ వంటి అంశాలు నిద్రలో మాట్లాడటానికి దోహదం చేస్తాయి. కొన్ని సందర్భాల్లో స్లీప్ టాకింగ్ అనేది రెమ్ స్లీప్ బిహేవియర్ డిజార్డర్, స్లీప్ టెర్రర్స్ లేదా నాక్టర్నల్ స్లీప్-రిలేటెడ్ ఈటింగ్ డిజార్డర్ వంటి అంతర్లీన నిద్ర రుగ్మతల లక్షణం కావచ్చు. నిద్రలో మాట్లాడటానికి నిర్దిష్ట చికిత్స అవసరం లేదు. అయినప్పటికీ, నిద్రలో మాట్లాడటం అంతరాయం కలిగిస్తే లేదా ఇతర నిద్ర రుగ్మతలు లేదా ఆరోగ్య పరిస్థితులతో కలిసి ఉంటే స్లీప్ ఎక్స్ పర్ట్ ను సంప్రదించడం ప్రయోజనకరంగా ఉంటుంది. స్లీప్ డైరీ నమూనాలు, ట్రిగ్గర్‌లను గుర్తించడంలో సహాయపడుతుంది, నిద్రలో మాట్లాడటం నిర్ధారణ జరిగితే.. నిర్వహణలో సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడం, స్థిరమైన నిద్ర షెడ్యూల్‌ను నిర్వహించడం వంటి జీవనశైలి మార్పులు స్లీప్ టాక్ ఎపిసోడ్‌లను తగ్గించడంలో సహాయపడవచ్చు.

## పిల్లలు ఎత్తు పెరగడం లేదా?



మన దేశంలో ఎత్తుకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. అందుకే పొడుగ్గా ఉన్న వ్యక్తిని మెచ్చుకుంటారు. పొట్టి వారిని చిన్నగా చూస్తారు. ఎత్తులో ఎక్కువ భాగం మన పూర్వీకుల జన్యువులపై ఆధారపడి ఉంటుందని చెబుతుంటారు. ఉదాహరణకు, మీ కుటుంబంలోని ప్రతి ఒక్కరూ పొడవుగా ఉంటే మీరు పొడవుగా ఉండే అవకాశం ఉంది. మీ కుటుంబంలోని ప్రతి ఒక్కరూ పొట్టిగా ఉంటే మీరు కూడా పొట్టిగా ఉంటారు. అయితే కొన్ని సహజ మార్గాల ద్వారా మీ ఎత్తును పెంచుకోవచ్చు అంటున్నారు నిపుణులు. మన ఆహారపు అలవాట్లు, సరైన పోషకాహారం ఎత్తుతో సహా మన మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అదేవిధంగా, మన జీవనశైలి కూడా మన ఎత్తును ప్రభావితం చేస్తుంది. మీ ఎత్తు నిలిచిపోయినప్పటికీ, సరైన పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి సహాయంతో మీరు మీ ఎత్తును కొంచెం పెంచుకోవచ్చు. యశోద హాస్పిటల్‌లోని ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ రాహుల్ చౌదరి మాట్లాడుతూ 18 ఏళ్ల తర్వాత ఎత్తులో పెద్ద మార్పులకు అవకాశం ఉండదు. అయితే మనం సరైన పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహిస్తే 18 సంవత్సరాల తర్వాత కూడా ఎముకలు, భంగిమలపై సానుకూల ప్రభావం ఉంటుంది. ఇది మీ ఎత్తును ప్రభావితం చేస్తుంది. కాల్షియం, విటమిన్ డి, ప్రోటీన్‌లతో కూడిన సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మీ ఎత్తు, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

## కొబ్బరి నూనెతో బరువు తగ్గుతారా?




మీ ముఖం, జుట్టు అందాన్ని మెరుగుపరచడానికి మీరు కొబ్బరి నూనెను చాలాసార్లు ఉపయోగించి ఉంటారు. అయితే మీ బరువు తగ్గించే ప్రయాణంలో కొబ్బరి నూనె కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందని మీకు తెలుసా..? ఊబకాయం తీవ్రమైన పరిణామాల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ చాలాసార్లు హెచ్చరించింది. అధిక ఊబకాయం అనేక ఇతర తీవ్రమైన వ్యాధులకు కూడా కారణమవుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ బరువును నియంత్రించడానికి అనేక మార్గాల్లో కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. ఎలాగో తెలుసుకుందాం.

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, కొబ్బరి నూనెలో గుండె-ఆరోగ్యకరమైన లక్షణాలు ఉన్నాయి. ఇది మంచి వంట నూనెగా కూడా మారుతుంది. కొబ్బరి నూనె బరువు తగ్గడంలో సహాయపడటంతో పాటు, రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలో కొవ్వు శాతం ఎక్కువగా ఉన్నప్పుడు శరీరంలో వాపులు మొదలవుతాయి. దీని కారణంగా కొవ్వు కణాలు శరీరానికి తగినంత శక్తిని ఉత్పత్తి చేయలేవు. కానీ కొబ్బరి నూనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గించడం ద్వారా కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. సంతృప్త కొవ్వుతో సమృద్ధిగా ఉండటం వల్ల కొబ్బరి నూనెలో సహజమైన ఆకలిని అణిచివేసే గుణాలు ఉన్నాయి. కొబ్బరి నూనె తీసుకోవడం ద్వారా ఒక వ్యక్తికి పదే పదే ఆహారం తినాలనే కోరిక ఉండదు. అతను అధిక కేలరీలను తీసుకోకుండా ఉంటాడు. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మీరు వంట కోసం ఇతర నూనెలకు బదులుగా కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. ఆరోగ్యంపై చేసిన అనేక అధ్యయనాల ప్రకారం, కొబ్బరి నూనెలో ఆహారాన్ని వండడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. ఊబకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## అందం కోరుకునే వారు ఈ ఆకును తప్పనిసరిగా తీసుకోవాల్సిందే..!



మునగాకు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలే కాదు.. మన చర్మాన్ని, జుట్టును సంరక్షించే గుణాలు కూడా ఉన్నాయని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మునగ ఆకుల్లో యాంటీట్యూమర్, యాంటిపైరేటిక్, యాంటీపైలెప్టిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ అల్సర్, యాంటిస్పాస్మోడిక్, డైయూరిటిక్, యాంటీహైపెర్టెన్సివ్, యాంటీ డయాబెటిక్, హెపాటోప్రొటెక్టివ్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి.అంతేకాదు. కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, విటమిన్-ఎ, సి, బి కాంప్లెక్స్, బీటా-కెరోటిన్, అమైనో యాసిడ్స్, ఫినోలిక్‌లతో పాటు, 40 కంటే ఎక్కువ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇక మునగాకు వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మీ బ్యూటీ రొటీన్‌లో మునగాకు యాడ్ చేసుకుంటే ముడతలు, మచ్చలు రాకుండా ఉంటాయి. దీంతో, మీరు యవ్వనంగా కనిపిస్తారు. అలాగే ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేస్తుంది. మునగ ఆకులోని పోషకాలు.. ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌ను నివారిస్తాయి. మునగాకు ఫేస్ ప్యాక్, మునగాకు ఆయిల్.. ముడతలు, గీతలు రాకుండా రక్షిస్తుంది. మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మునగ నూనెలో ఉండే విటమిన్ సి, ఇ చర్మంపై ఉండే మచ్చలు పూర్తిగా తొలగిపోయేలా చేస్తాయి. చర్మంపై ఉండే నల్లమచ్చలు, మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలు, పిగ్మెంటేషన్.. వంటి సమస్యలకు చక్కని పరిష్కారం. కొలాజెన్ చర్మం ముడతలు పడకుండా సంరక్షిస్తుంది. కాబట్టి వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చు. ముఖంపై సన్నటి గీతలుంటే అది తగ్గుముఖం పట్టి మీ చర్మం తాజాగా, అందంగా కనిపించేలా చేస్తుంది. మునగాకు నూనె ముఖంపై రాస్తే.. దాని యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా మొటిమలను నివారించవచ్చు. మునగాకు మీ డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలోని టాక్సిన్స్ బయటకు వస్తాయి. మునగాకు నూనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ,యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీసెప్టిక్ గుణాల వల్ల చర్మంపై కాలిన మచ్చలు, గాయాలు.. వంటివి త్వరగా నయమవుతాయి. మునగాకు ఓపెన్ పోర్స్‌ను తగ్గిస్తుంది. చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని పెంచే.. కొల్లాజెన్ ప్రొటీన్‌ను మెరుగుపరుస్తుంది. ఇది చర్మ రంధ్రాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

# ఆరోగ్యం కోసం ఆహారం



## జామ ఆకులతో ఆరోగ్యప్రయోజనాలు..

జామ ఆకులలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది కడుపు పూతల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. దగ్గు, దురద మొదలైన వాటితో బాధపడుతున్నవారు జామ ఆకులను తినాలి. ఎందుకంటే వీటిలో శరీరానికి ఉపశమనాన్ని అందించే యాంటీ అలర్జీ లక్షణాలు ఉంటాయి.జామ ఆకులను వివిధ రూపాల్లో తీసుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుంది. జామ ఆకులలో కొలెస్ట్రాల్ తగ్గించడానికి శరీరానికి సహాయపడే అనేక అంశాలు ఉన్నాయి. జామ ఆకుల టీ తాగితే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. జామ ఆకుల టీ తాగితే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి, మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అంతే కాదు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె జబ్బుల సమస్యలను దూరం చేస్తుంది.జామ ఆకుల టీ తో జీర్ణ వ్యవస్థలో ఉన్న చెడు బ్యాక్టీరియా తొలగుతుంది. ఇందులోని డైటరీ ఫైబరీ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. జామ ఆకులను తీసుకోవడంతో డెంగ్యూ నుంచి వేగంగా కోలుకోవచ్చు. జామ ఆకుల ఎక్స్‌ట్రాక్ట్‌ను తీసుకుంటే రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య వేగంగా పెరుగుతుంది. జ్వరం తీవ్రత సైతం తగ్గుతుంది.జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ మైక్రోబయిల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. జామ ఆకులు క్యాలరీ ఫ్రీ. ఇది బరువు తగ్గడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. జామ ఆకులను అలాగే పచ్చిగా కూడా తింటే రుచిగా ఉంటుంది. కావాలనుకుంటే నీటిలో కలిపి జ్యూస్‌గా చేసుకోవచ్చు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. చర్మం ముడతలు మాయం అవుతాయి. మొటిమలు, నల్ల మచ్చలను తొలగించడంతో జామ ఆకులు సహాయపడతాయి. జామ ఆకులు హైపర్ పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తాయి. జామ ఆకుల పేస్ట్‌ను అప్లై చేసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. జుట్టును ఒత్తుగా మార్చడంలో జామ ఆకుల సారం సహాయపడుతుంది. ఈ రసం తీసుకుంటే జుట్టు మూలాల నుంచి దృఢంగా మారుతుంది.

## ఈ ఆకు తింటే చాలు కిడ్నీలో కంకరరాయి ఉన్నా కరగాల్సిందే..

ఈ రోజు మనం ఎంతో విశేషమైన ఒక మిరాకిల్ మొక్క గురించి తెలుసుకుందాం.. అదే రణపాల మొక్క. ఈ మొక్కను ఆకు మొక్క అని కూడా పిలుస్తారు. దీనికి ఒక విశిష్టత ఉంది. అదేమిటంటే అన్ని మొక్కలు వేరు నుంచి.. కాండం నుంచి విత్తనం నుంచి వస్తాయి. కానీ ఈ చెట్టు ఆకు కణుపుల నుండి కొత్త చెట్లు మొలుస్తాయి.ఒక ఆకుని మట్టిలో పూడ్చి పెడితే ఐదు మొక్కలు వరకు వస్తాయి. ఈ మొక్క ఆకు పండిన తరువాత రాలిన ఐదు మొక్కలకి ప్రాణం ఇస్తుంది. ఇప్పుడు చాలామందిని వేధిస్తోన్న ప్రధాన సమస్య తెల్లజుట్టు, జుట్టు రాలిపోవడం. ఈ ప్రాబ్లంతో బాధపడే వారు ఈ రణపాల ఆకుని గుజ్జులాగా చేసి జుట్టుకి రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోవడం వంటి సమస్యలు చాలావరకు తగ్గుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అదేవిదంగా షుగర్, బిపితో బాధపడేవారు ఈ ఆకులను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల తొందరగా ఆ సమ్యలకు చెక్ పెట్టవచ్చు. అదే విధంగా చాలా మందికి కాలంతో సంబంధం లేకుండా సెగ గడ్డలు వస్తాయి. అలా వచ్చినప్పుడు ఈ ఆకును మెత్తగా దంచి ఆ గడ్డలపై పెట్టడం వల్ల తొందరగా తగ్గిపోతాయి. ఇంకా కిడ్నీలో రాళ్లు ఉన్న వారు ఈ ఆకు రసంను పరగడుపున రెండు స్పూన్లు తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు కరిగి, మూత్రంలో పడిపోతాయి. అదే విదంగా కిడ్నీలను శుభ్రం చేసి వ్యర్థ పదార్థాలను తొలగించి, కిడ్నీలకు పునర్జీవం తెస్తాయి. అలాగే అసిడిటీ సమస్యతో బాధపడే వారు ఈ ఆకుని నోట్లో వేసుకుని చిన్నగా నమిలి ఆ రసాన్ని కొద్దికొద్దిగా మింగటం వల్ల ఉపశమనం పొందుతారు. అలాగే తలనొప్పి, ఆస్తమా ఉన్నవారు ఈ ఆకు రసం పావు స్పూను తేనెతో కలిపి తీసుకోవడం వల్ల తలనొప్పి, ఆస్తమా తొందరగా తగ్గుతుంది. ఈ రణపాల ఆకు మీద కొబ్బరి నూనె రాసి స్టవ్ మీద ఆకుని రెండు వైపులా వేడిచేసి ఎలాంటి నొప్పి ఉన్నా సరే దానిపై వేసుకొని కట్టుకట్టుకోవాలి. ఇలా మూడు రోజులు.. రోజుకి రెండు,మూడు సార్లు కట్టిన తర్వాత ఎలాంటి నొప్పులు అయినా సరే.. మోకాళ్ళ నొప్పులు అయినా సరే కింద పడ్డప్పుడు గట్టిగా తగిలిన దెబ్బల నొప్పులు నుంచి అయినా సరే రిలీఫ్ పొందుతారు.






## భారీగా పెరగనున్న వంట నూనెల ధరలు

మధ్య తరగతి వంటింటి ఖర్చు ఇకపై మరింతగా పెరగనుంది. ముడి, రిఫైన్డ్ వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని కేంద్రం ఒకేసారి 20 శాతం వరకు పెంచడంతో ఆ మేరకు వంటనూనెల ధరలు పెరగనున్నాయి. పామాయిల్, సోయా, సన్‌ఫ్లవర్ సహా వివిధ రకాల నూనెలపై ఈ భారం పడనుంది. వీటి ముడి నూనెలపై ఇప్పటి వరకు సుంకం ఉండేది కాదు. అలాంటిది ఇప్పుడు ఏకంగా 20 శాతం విధించడంతో పేద, మధ్య తరగతి జేబులకు చిల్లు పడనుంది. రిఫైన్డ్ పామాయిల్, సోయా, సన్‌ఫ్లవర్ నూనెలపై గతంలో 12.5 శాతం దిగుమతి సుంకం ఉండేది. దీనిని ఇప్పుడు 20 శాతం పెంచి 32.5 శాతం పెంచింది. ముడినూనెలపై సుంకాన్ని 27.5 శాతానికి, రిఫైన్డ్ నూనెలపై కస్టమ్స్ డ్యూటీని 35.75 శాతానికి పెంచింది. ఈ నెల 14 నుంచే ఇది అమల్లోకి రానుంది. అదే సమయంలో ఉల్లిపాయలపై ఎగుమతి సుంకం సగం తగ్గింది. ప్రస్తుతం 40 శాతం కస్టమ్స్ డ్యూటీ విధిస్తుండగా దానిని 20 శాతానికి తగ్గించింది.

## వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరేంలేదు



వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరపడబోమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. దీంతో అక్టోబర్‌లో జరగనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ సమావేశంలో కీలక వడ్డీరేట్లను తగ్గిస్తారన్న నిపుణులు అంచనాలకు శక్తికాంత తాజాగా చెక్ పెట్టినట్లయ్యింది. సింగపూర్‌లో బ్రెట్టన్ వుడ్స్ కమిటీ నిర్వహించిన సదస్సులో శక్తికాంత మాట్లాడుతూ.. ద్రవ్యోల్బణాన్ని 2-6 శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎలాంటి ఆర్థిక పరిస్థితుల్లోనైనా ద్రవ్యోల్బణాన్ని నాలుగు శాతంగా ఉంచేలా ప్రణాళికలు వేసుకున్నామన్నారు. వరుసగా రెండో నెలలోనూ ద్రవ్యోల్బణం నాలుగు శాతం కంటే తక్కువగా చోటు చేసుకుందని గుర్తు చేశారు. అయినప్పటికీ కీలక వడ్డీరేట్ల తగ్గింపు అంశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. పాలసీ విధానకర్తలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. కరోనా కారణంగా తగ్గిపోయిన ఆర్థిక కార్యకలాపాలు క్రమంగా పుంజుకుని వృద్ధిపథంలో కొనసాగుతున్నాయన్నారు. 2021-24 మధ్య కాలంలో భారత జిడిపి సగటున 7.5 శాతంగా ఉందని.. కాగా 2024 జూన్ త్రైమాసికంలో 6.5 శాతానికి పరిమితమయ్యిందన్నారు. ఇందుకు సార్వత్రిక ఎన్నికల వల్ల ప్రభుత్వ వ్యయాలు మందగించడమే కారణమన్నారు. కరోనా కాలంలో రుణాలపై వడ్డీ రేట్లను భారీగా పెంచి.. రెపోరేటును 6.5 శాతానికి చేర్చింది. కాగా.. గడిచిన ఏడాదిన్నర పైగా కాలంలో వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తోంది. హెచ్చు వడ్డీ రేట్లతో రుణాలు భారం కావడంతో రుణగ్రహీతలు గత కొంత కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### బీఎస్ఎన్ఎల్ నుంచి
## మరో అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్

ప్రైవేట్ టెలికాం కంపెనీలు భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాలతో బీఎస్ఎన్ఎల్ పోటీ పడనుంది. ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ 4+ రీఛార్జ్ ప్లాన్‌తో తిరిగి వచ్చింది.రూ.485 రీఛార్జ్ ప్లాన్‌పై బీఎస్ఎన్ఎల్ 82 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. అధిక డేటా వినియోగం లేని కస్టమర్లకు ఈ రీఛార్జ్ ప్యాకేజీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు 82 రోజుల చెల్లుబాటుతో రూ. 485 రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో రోజుకు 1.5 జీబీ డేటాను వినియోగించుకోవచ్చు. దేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా మీరు అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. ఇది కాకుండా ఈ రీఛార్జ్ ప్లాన్ ద్వారా రోజుకు 100 ఉచిత సామీలను అందిస్తోంది. ఈ తక్కువ-ధర ప్లాన్‌ను సెర్ఫ్-కేర్ యాప్‌లో చూడవచ్చు. అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత మొబైల్ నంబర్‌తో లాగిన్ చేసి ఓటీపీని సమర్పించండి. మీరు హోమ్ పేజీలోనే రూ. 485 రీఛార్జ్ ప్యాకేజీని చూస్తారు. బీఎస్ఎన్ఎల్ లక్ష 4+ టవర్ల లక్ష్యాన్ని చేరుకోవాలంటే, అది 2025 మధ్యకాలం వరకు వేచి ఉండాలి. బీఎస్ఎన్ఎల్ దేశీయంగా అభివృద్ధి చేసిన 4+ టెక్నాలజీ ఆధారంగా 4+ టవర్‌లను ఇన్‌స్టాల్ చేస్తోంది. దీనితో పాటు, స్వదేశీ 5+ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి ప్రాథమిక పరీక్షలను కూడా ప్రారంభించింది. బీఎస్ఎన్ఎల్‌తో పాటు మరో ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ మీచీూ కూడా 5+టెస్టింగ్‌లో భాగంగా ఉంది. భారత నిర్మిత 5+ టెక్నాలజీని టెలికాం మంత్రిత్వ శాఖ, జ-ఙూ పరీక్షిస్తోంది. 75 రోజుల చెల్లుబాటుతో రూ. 500 లోపు అన్ని బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్‌లకు కూడా కంపెనీ ఆఫర్‌ను ప్రకటించింది.




# BUSINESS

## రైతులకు పెద్ద ఉపశమనం..

### ఉల్లి ఎగుమతులపై కీలక నిర్ణయం





మహారాష్ట్ర, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉల్లి, బాస్మతి బియ్యం ఎగుమతులకు సంబంధించిన కనీస ధరను శుక్రవారం ఎత్తివేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో విదేశాలకు వీటి ఎగుమతులకు ఊతమివ్వడానికే కాకుండా రైతుల ఆదాయం పెరగడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. ఈ సమాచారాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (%ణ+ఖీ%) అందించింది. రైతులు, ఎగుమతిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఉల్లి ధరలు మండిపోతున్నాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో కిలో ఉల్లి సగటు ధర రూ.58గా కొనసాగుతోంది. భారతదేశంలో ఉల్లి గరిష్ట ధర కిలోకు రూ.80. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉల్లి ధరలపైనా ప్రభావం చూపనుంది. ఉల్లి ఎగుమతిపై కనీస ఎగుమతి ధర షరతును తక్షణమే తొలగించినట్లు డిజిఎఫ్‌టి నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షల్ని తొలగించిన మోదీ సర్కార్.. ఇదే సమయంలో బాస్మతి బియ్యంపైనా కనీస ఎగుమతి ధర నిబంధన తొలగించినట్లు కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఒక నోటిఫికేషన్‌లో ఉల్లి ఎగుమతి విధానాన్ని తక్షణమే సవరిస్తున్నట్లు తెలిపింది. గత ఏడాది ఆగస్టులో ఉల్లిపై 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించాలని ప్రభుత్వం ఆదేశించింది. డిసెంబర్ 31, 2023 వరకు భారతదేశం ఉల్లిపై 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. అంతకు ముందు, డిసెంబర్ 8, 2023 న, ఈ సంవత్సరం మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతిని నిషేధించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. భారతదేశంలో ఉల్లిని అత్యధికంగా ఎగుమతి చేసే రాష్ట్రం మహారాష్ట్ర కావడం గమనార్హం. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య రైతులకు ఉల్లిని ఎగుమతి చేసేందుకు దోహదపడుతుంది.

## ఈవీ బ్యాటరీ రంగంలోకి రిలయన్స్ ఎంట్రీ..

ఆసియాలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని అత్యంత ఆశాజనకమైన రంగాల్లో ఒకటిగా ఉన్న ఈవీ బ్యాటరీల రంగంలో అడుగుపెట్టనున్నారు. ఈ రంగంలో రిలయన్స్ ఎంట్రీతో కీలక మార్పులు సాధ్యమవుతాయని నిపుణులు చెబుతున్నరు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) ప్రొడెక్టివ్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్‌ఐ) పథకం కింద గణనీయమైన 10 జీడబ్ల్యూహెచ్ అడ్వాన్స్‌డ్ సెల్ కెమిస్ట్రీ (ఏసీసీ) బ్యాటరీ స్టోరేజ్ ప్లాంట్‌ను పొందింది. క్వాలిటీ అండ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ మెకానిజంపై ఆధారపడిన ఈ నిర్ణయం అభివృద్ధి చెందుతున్న ఈవీ మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. ప్రభుత్వ పీఎల్‌ఐ పథకం రూ.3,620 కోట్ల ప్రయోజనాన్ని అందిస్తుంది. భారతదేశంలో ఈవీ బ్యాటరీ మార్కెట్ 2023లో సుమారుగా రూ. 49,000 కోట్లు విలువను కలిగి ఉంది. 2028 నాటికి దాదాపు రెట్టింపుగా రూ. 81,000 కోట్లకు చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈవీ బ్యాటరీల రంగంలో రిలయన్స్ ఎంట్రీ గురించి వివరాలను తెలుసుకుందాం. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రంగంలో తన ఉనికిని పెంపొందించుకోవడం మరియు స్థిరమైన రవాణా వైపు పరివర్తనకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఏసీసీ మాన్యుఫ్యాక్చరింగ్ పీఎల్‌ఐ స్కీమ్ కోసం గ్లోబల్ టెండర్‌ను జారీ చేసింది. ఏడు కంపెనీలు అవకాశం కోసం పోటీ పడుతున్నాయి. బిడ్డర్లలో ఏసీఎంఈ క్లీన్‌టెక్ సొల్యూషన్స్, అమర్‌రాజా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్, జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ స్కీమ్‌లో పోటీపడుతున్నాయి. భారత ప్రభుత్వం యొక్క సీపీ పోర్టల్ ద్వారా నిర్వహించిన వేలం ప్రక్రియలో సాంకేతిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన వివరణాత్మక పరిశీలన ఉంటుంది. రిలయన్స్‌కు సంబంధించిన ప్రతిపాదన 10 జీడబ్ల్యూహెచ్ ఏసీసీ సామర్థ్యాన్ని సురక్షితమైన దాని సాంకేతిక, ఆర్థిక స్కోర్‌ల ఆధారంగా అత్యధిక ర్యాంక్‌ని పొందింది. ఈ టెండర్ ప్రక్రియ పోటీ స్వభావాన్ని ఎత్తిచూపుతూ మిగిలిన కంపెనీలను వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచారు.

## ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు
### కేంద్రం నయా పాలసీ..

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పై పలు రాయితీలను అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి సహాయక పర్యావరణ వ్యవస్థ మెరుగుపర్చేందుకు పీఎం ఈ ఎలక్ట్రిక్ డ్రైవ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటిదాకా భారతదేశంలో అందుబాటులో ఉన్న ఫేమ్ స్కీమ్ గడువు ఈ ఏడాది మార్చితో ముగిసింది. పీఎం ఈ డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కులతో పాటు ఎలక్ట్రిక్ అంబులెన్స్‌ల కొనుగోలుపై రాయితీలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మొత్తం 10,900 కోట్లను కేటాయించింది. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ- బస్ సేవా-చెల్లింపు భద్రతా మెకానిజం పథకాన్ని కూడా ప్రవేశ పెట్టింది. ఇది 33,435 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ వ్యయంతో 2028-29 వరకు భారతదేశం అంతటా 38,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులను విడుదల చేయాలనే లక్ష్యంతో ఉంది. కొత్తగా ప్రవేశ పెట్టిన పీఎం ఈ-డ్రైవ్ గురించి వివరాలను తెలుసుకుందాం. పీఎం ఈ -డ్రైవ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10,900 కోట్లు కేటాయించింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఐ) కింద పీఎం ఈ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఈవీలను ప్రోత్సహించడానికి రూ.33,679 కోట్ల విలువైన రాయితీలు లేదా డిమాండ్ ప్రోత్సాహకాలను అందిస్తుంది. పీఎం ఈ-డ్రైవ్ ఎలక్ట్రిక్ కార్లు లేదా హైబ్రిడ్ కార్లకు ప్రోత్సాహకాలు అందించడానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. అంటే పీఎం ఈ -డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు. అయితే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం పీఎం ఈ-డ్రైవ్ పథకం 24.79 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 3.16 లక్షల ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, 14,028 ఎలక్ట్రిక్ బస్సులకు మద్దతు ఇస్తుంది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఈవీలకు సబ్సిడీలు, డిమాండ్ ప్రోత్సాహకాలను అందించడంతో పాటు పీఎం ఈ-డ్రైవ్ భారతదేశం అంతటా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సౌకర్యాల అభివృద్ధి చేయడం కూడా కూడా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం దేశవ్యాప్తంగా 88,500 ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సైట్లకు మద్దతు ఇస్తుంది. పీఎం ఈ -డ్రైవ్ ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్ల కోసం 22,100 ఫాస్ట్ ఛార్జర్లను, ఎలక్ట్రిక్ బస్సులకు 1,800 ఫాస్ట్ ఛార్జర్లను, ఎలక్ట్రిక్ టూ-వీలర్స్, త్రీ-వీలర్లకు 48,400 ఫాస్ట్ ఛార్జర్లను 32,000 కోట్ల బడ్జెట్‌తో ఇన్‌స్టాల్ చేయడానికి ప్రతిపాదించింది. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ వాహనం కొనుగోలు సమయంలో అంకితమైన పోర్టల్ ఈవీ కొనుగోలుదారు కోసం ఆధార్ ప్రామాణీకరించబడిన ఎలక్ట్రానిక్ వోచర్‌ను జనరేట్ చేస్తుంది.

## ప్రపంచ అత్యుత్తమ 1000
## కంపెనీల్లో భారత్ నుంచి 22 సంస్థలు..

ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల జాబితాను టైమ్ మ్యాగజైన్ తాజాగా విడుదల చేసింది. "టైమ్ బెస్ట్ కంపెనీస్ 2024" పేరిట విడుదల చేసిన ఈ లిస్ట్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1000 కంపెనీలు ఉండగా.. వీటిలో భారత్‌కు చెందిన 22 సంస్థలు చోటుదక్కించుకున్నాయి. ఇందులో దేశీయ కంపెనీల జాబితాలో తొలి స్థానంలో ఏ అదానీ సంస్థనో, అంబానీకి చెందిన సంస్థనో చోటు దక్కించుకుందనుకుంటే పొరపాటే. ప్రముఖ టెక్ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది. టైమ్ విడుదల చేసిన అత్యుత్తమ భారతీయ కంపెనీల జాబితాలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 112 ర్యాంక్‌తో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత 119 ర్యాంక్‌తో ఇన్ఫోసిస్, 134 ర్యాంక్‌తో విప్రో, 187 ర్యాంక్‌తో మహీంద్రా గ్రూప్ నిలిచాయి. బ్యాంకుల విభాగంలో 504 ర్యాంక్‌తో యాక్సిస్ బ్యాంక్ ముందంజలో ఉంది. ఆ తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 518 ర్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ 525 ర్యాంక్‌తో, కొటక్ మహేంద్రా బ్యాంక్ 551 ర్యాంక్ దక్కించుకున్నాయి. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ 646 ర్యాంక్, అదానీ గ్రూప్ 736 ర్యాంక్ సంపాదించుకున్నాయి. ఉద్యోగుల సంతృప్తి, ఆదాయాల్లో వృద్ధి, సుస్థిరత, సమానత్వం ఆధారంగా టైమ్.. ఈ కంపెనీలకు ర్యాంకింగ్ ఇచ్చింది. 50 దేశాల్లో మొత్తం 1,70,000 మంది ఉద్యోగులపై ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపింది. దీంతో పాటు 2021 నుంచి 2023 వరకు కంపెనీల వృద్ధిని పరిగణలోకి తీసుకుంటారు. 2023 నాటికి కంపెనీలు 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయం కలిగిఉన్న వాటిని ఎన్నుకుంటారు.

........................

# సినీ వినోదం

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana

## హాలీవుడ్‌లో దేవర ప్రీమియర్

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. దేవర రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో 'దేవర పార్ట్ 1'లోని సాంగ్స్ అన్నీ చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. రీసెంట్‌గా ముంబైలో గ్రాండ్ లెవల్లో ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈ ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అన్నీ భాషల్లో కలిపి మిలియన్స్ వ్యూస్‌తో ట్రైలర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. దీంతో ఇప్పటికే సినిమాపై ఉన్న అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో 'దేవర' ప్రీమియర్ షోను సెప్టెంబర్ 26 సాయంత్రం ఆరున్నర గంటలకు బియాండ్ ఫెస్ట్‌లో హాలీవుడ్, లాస్ ఏంజిల్స్‌లోని ఐకానిక్ ఈజిప్షియన్ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. బియాండ్ ఫెస్ట్ ఘనమైన సినిమా చరిత్రను కలిగిన ప్రతిష్టాత్మకమైన సినిమా వేదిక. ఇలాంటి వేదికలో రెడ్ కార్పెట్ ఈవెంట్ జరగటం గొప్ప విషయం. అలాగే ఇక్కడ ప్రీమియర్ కాబోతున్న తొలి భారతీయ సినిమాగా 'దేవర' అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 27న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.



ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే కుటుంబ కథతో 'తల్లి మనసు' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవు తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపు కుంటున్న ఈ చిత్రం రెండు పాటలతో పాటు 80 శాతం పూర్తయింది. ఈ సందర్భంగా నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, 'ఇంకో పాటతో పాటు మిగతా టాకీ పార్ట్ చిత్రీకరించడంతో ఈ నెలాఖరుకు షూటింగ్ మొత్తం ముగుస్తుంది. మా నాన్న చిత్రాల స్థాయికి తగ్గట్టుగా చక్కటి కథ, కథనాలతో తీస్తున్న చిత్రమిది. ఇటువంటి కథాబలం ఉన్న మంచి చిత్రాన్ని తీస్తుండటం పట్ల సోషల్ మీడియాలో విశేషమైన స్పందన, అభినందనలు లభించటం ఆనందంగా ఉంది' అని తెలిపారు. 'ఫ్యామిలీ ప్రేక్షకులతో పాటు యూత్‌ను ఆకట్టుకునేలా ఈ చిత్రం ఉంటుంది' అని చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య చెప్పారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ,'వాస్తవ జీవితానికి దగ్గరగా, ఓ మధ్య తరగతి తల్లి పడే తపన, సంఘర్షను ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని అన్నారు.



## మనసున్న తల్లి కథ

## ధోనీ తర్వాతే నా రిటైర్మెంట్..



ధోనీ తర్వాతే నా రిటైర్మెంట్..

మాజీ టీం ఇండియా స్పిన్నర్ పీయూష్ చావ్లా తన రిటైర్మెంట్ గురించి చాలా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చాడు. పృథ్వీ షా ఒకసారి రిటైర్మెంట్ గురించి తనతో ఒక ప్రశ్న అడిగాడని.. దానికి నేను సచిన్ టెండూల్కర్‌తో ఆడానని, అతని కొడుకుతో కూడా ఆడానని బదులిచ్చాను. ఇప్పుడు నీ కొడుకుతోనూ ఆడేసి అప్పుడు రిటైర్ అవుతాను అంటూ చెప్పి నవ్వులు పూయించానని తెలిపాడు.పీయూష్ చావ్లా గురించి మాట్లాడితే, అతని అంతర్జాతీయ కెరీర్ అంత ప్రత్యేకమైనది కాదు. అతను తన కెరీర్‌లో 3 టెస్టులు, 25 %ాణ×%లు, 7 %ు%20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను టెస్టులో 7, వన్డేల్లో 32, టీ20లో 4 వికెట్లు తీశాడు. 2006లో అరంగేట్రం చేసిన పీయూష్ చావ్లా డిసెంబర్ 2012లో ఇంగ్లండ్‌తో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత టీమిండియా తరపున అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. అతను 2011 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో భాగమయ్యాడు. పీయూష్ చావ్లా అంతర్జాతీయ కెరీర్ చాలా కాలం క్రితం ముగిసినప్పటికీ, అతను ఇప్పటికీ ఐపీఎల్‌తో సహా ఇతర దేశవాళీ లీగ్‌లలో ఆడుతున్నాడు. చావ్లా వయసు 35 ఏళ్లు అయినప్పటికీ అతని ఫిట్‌నెస్‌పై పెద్దగా ప్రభావం పడలేదు. ఇటీవల శుభంకర్ మిశ్రా పోడ్‌కాస్ట్‌లో, ధోని ముందుగా రిటైర్ అవుతాడా లేదా మీరు రిటైర్ అవుతాడా అని పీయూష్ చావ్లాను ఓ ప్రశ్న అడిగాడు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. ఎంఎస్ ధోని ముందుగా రిటైర్ అవుతాడు. తర్వాత నేను రిటైర్ అవుతాను (నవ్వుతూ). కొంతకాలం క్రితం పృథ్వీ షా నాతో పీసీ భాయ్, రిటైర్మెంట్ ఎప్పుడు అన్నాడు. నేను సచిన్ టెండూల్కర్‌తో ఆడానని, అతని కొడుకుతో కూడా ఆడానని చెప్పాను. ఇప్పుడు నేను మీతో ఆడుతున్నాను. నీ కొడుకుతోనూ ఆడిన తర్వాత రిటైర్ అవుతాను అంటూ చెప్పానని నవ్వులు పూయించాడు. ఐపీఎల్‌లో పీయూష్ చావ్లా అద్భుతమైన




## క్రికెట్లో అద్భుత దృశ్యం..

### ఒకే ప్రేమ్ లో 13 మంది ప్లేయర్లు?

ప్రస్తుతం క్రికెట్ కి ఉన్న ఆదరణ ప్రపంచ దేశాలలో మరింత ఎక్కువగా పెరిగిపోతుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే క్రికెట్ ఎంటర్టైన్మెంట్ పొందడానికి అందరూ తెగ ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు అందుకే ప్రపంచ నలుమూలల్లో ఎక్కడ క్రికెట్ మ్యాచ్ జరిగిన..ఆ మ్యాచ్ లో ఎలాంటి ఆసక్తికర ఘటన జరిగిన కూడా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది. అయితే క్రికెట్ అంటే జెంటిల్మెన్ గేమ్ అని అంటూ ఉంటారు. కానీ క్రికెట్లో ఎన్నోసార్లు ఫన్నీ ఘటనలు జరుగుతూ ఉంటాయి. ఇక ఇలాంటి ఘటన ఏదైనా జరిగిందంటే అది ఇంటర్నెట్లో వైరల్ గా మారిపోతూ ఉంటుంది అని చెప్పాలి. ఇప్పుడు ఇలాంటి ఒక అరుదైన దృశ్యంకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. సాధారణంగా క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఫీల్డర్లు మైదానం మొత్తం ఫీల్డింగ్ చేయడం చూస్తూ ఉంటాము అన్న విషయం తెలిసిందే. బ్యాట్స్మెన్ కొట్టిన బంతిని ఎక్కడ బౌండరీ పోకుండా ఉండేలా పకడ్బందీగా ఆయా జట్టు కెప్టెన్లు ఫీల్డింగ్ సెట్ చేయడం చూస్తూ ఉంటాం. కానీ ఏకంగా జట్టులో ఉన్న 11 మంది ఆటగాళ్లు కూడా ఏకంగా బ్యాటింగ్ చేస్తున్న ప్లేయర్ నూ రౌండప్ చేసి కన్ఫ్యూజ్ చేయడం లాంటి అరుదైన ఘటనలు అప్పుడప్పుడు క్రికెట్లో జరుగుతూ ఉంటాయి. ఇటీవల ఇలాంటి ఘటన జరిగింది అని చెప్పాలి. ఏకంగా క్రికెట్లో ఒక అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఇంగ్లాండు కౌంటి క్రికెట్లో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి వైరల్ గా మారిపోయింది. ఏకంగా ఒకే ఫ్రేమ్ లో 13 మంది ప్లేయర్లు కనిపించారు. సోమర్ సెట్ పై 252 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన సర్రే టీం 109/9 స్కోర్ వద్ద నిలిచింది. అయితే మూడు నిమిషాల్లో ఆట ముగుస్తుంది అన్న సమయంలో సోమర్ సెట్ బౌలర్ వికెట్ కీపర్ మాత్రమే కాకుండా 9 మంది ఫీల్డర్లనూ కూడా బ్యాట్స్మెన్ చుట్టూ ఉంచాడు ఆ జట్టు కెప్టెన్. దీంతో ఒత్తిడితో సర్రె బ్యాట్స్మెన్ టికెట్ సమర్పించుకున్నాడు. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో సర్రే టీం కి చెందిన ఇద్దరు బ్యాట్స్మెన్లు ఇక సోమర్ సెట్ కు చెందిన 11 మంది ఆటగాళ్లు ఒకే ప్రేమలో కనిపించారు.



Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JARIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com